నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com
1

కాజీపేట జాగీర్‌లో జర్నలిస్టుల సొసైటీ స్థలం కబ్జా

- అక్రమ కట్టడాలకు అధికారుల వత్తాసు - కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాజీపేట జాగీర్‌లో కాకతీయ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఇచ్చిన భూమి కబ్జా చేసుకొని యధేచ్ఛగా అక్రమంగా కట్టడాలను నిర్మిస్తున్నారని, వెంటనే ఈ కట్టడాలను నిలిపివేయాలని కాకతీయ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు రాజేంద్రప్రసాద్, సిహెచ్.సోమనర్సయ్య, బొక్కా దయాసాగర్, రమేష్‌బాబు తదితరులు కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించారు. కాజీపేట జాగీర్ సర్వే నెంబర్ 27లో సొసైటీకి ఇచ్చిన భూమిలో రెవెన్యూ ఉద్యోగులు పలువురు అక్రమంగా పట్టాలు పొందారని ఫిర్యాదు చేశారు. వీరంతా ఇతరులకు ఆ భూములను అమ్మడం, పట్టాలో వున్న భూమి కంటే అదనంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని షెడ్‌లను నిర్మించుకొని మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంటి నెంబర్లు పొందారన్నారు. ఆ ఇంటినెంబర్‌లపై ఆ భూమిని పట్టాలో వున్న దాని కంటే అదనంగా భూమిని కలుపుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో సొసైటీ ప్రతినిధులు జర్నలిస్టు సొసైటీకి ఇచ్చిన భూమిని పరిరక్షించాలని పలుమార్లు కలెక్టర్, ఆర్‌డిఓ, తహశీల్దార్‌లకు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. సర్వేనెంబర్ 27లో జాయింట్ సర్వే చేసి అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై, అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్‌డిఓలను వెంటనే విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలనే సంకల్పంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో ఈ నెల 6 నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బడిబాట కార్యక్రమ గోడ ప్రతులను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ వాసంతి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పిసీఈ, ఇంచార్జి డిపిఓ రామిరెడ్డి, ఆర్డీఓలు సీదాందత్తు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు

నవతెలంగాణ-వరంగల్



బల్దియాకు చెందిన పలు స్మార్ట్‌సిటీ అభివద్ధి పనులకు టెండర్లు ఖరారు చేసినట్లు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండి, సీఈఓ, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఇందుకు సంబంధించిన సమావేశం సిడిఎంఎ ఈఎన్‌సి ఆధ్వర్యంలో జరిగిందని తెలిపిన కమీషనర్ మాట్లాడుతూ ఈ టెండర్ల ప్రక్రియ ఎన్నికలకోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిలిచిపోయిన క్రమంలో తిరిగి ప్రారంభించడం జరురిగిందని, ఇందులో ఈఎన్‌సి ఛైర్మెన్‌గా జీడబ్ల్యూఎస్‌సిసిఎల్, ఎండి, సిఈఓ, బల్దియా కన్వీనర్‌గా సభ్యులుగా సిడిఎంఎ, హన్మకొండ కలెక్టర్‌లు సభ్యులుగా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నగరంలో రూ.120 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 21అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎ దివ్య దేవరాజన్ ఈఎన్‌సి. జియాఉద్దీన్, హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్‌గా మార్నేని రవీందర్‌రావు

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ స్టేట్ కో-అపరేటివ్ అగ్రికల్చర్ బ్యాంకు (టెస్కాబ్) చైర్మన్ గా వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు నియామకమయ్యారు. ఇంతకు ముందు టెస్కాబ్ చైర్మన్‌గా ఉన్న కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఇటీవల టెస్కాబ్ చైర్మన్ పదవికి రాజీనామా చేయగా ఆయన స్థానంలో వరంగల్ డీసీసీబీ చైర్మన్ మార్నేని నియమితులయ్యారు.

బల్దియాలో ప్రజావాణికి 58 వినతులు

నవతెలంగాణ-వరంగల్



ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్‌తోపాటు బల్దియాకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరై ప్రజల నుండి వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగా లకు చెంది అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్‌కు 22 ,హెల్త్, సానిటేషన్ కు 06,ప్రాపర్టీ టాక్స్ కు 2, టౌన్ ప్లానింగ్ కు 28 వినతులు, మొత్తం 58 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఈ కృష్ణారావురావు, సిఎంహెచ్ఓ రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీలో డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు

నవతెలంగాణ-ఖానాపురం



డీసీసీబీ బ్యాంకులో డిపాజిట్ చేసుకునే డిపాజిటర్లకు అత్యధికంగా 8.10 వడ్డీరెట్లు కల్పిస్తున్నామని నర్సంపేట బ్రాంచ్ డిసిసిబి బ్యాంక్ మేనేజర్ పూర్ణచందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. డిపాజిట్లు చేసుకునే ఆలోచన ఉన్న మండల ప్రజలు డిసిసిబి బ్యాంకులో చేసుకోవాలని, ఇతర బ్యాంకులతో పోల్చితే తమ బ్యాంకులో డిపాజిటర్లకు అత్యధికవడ్డీ రేట్లు కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శోభన్, పిఎసిఎస్ సీఈవో ఆంజనేయులు, సిబ్బంది మెరుగు రాజు, వినయ్, అశోక్ కొమురయ్య, భీమయ్యలు పాల్గొన్నారు.

ధాన్యం చోరిపై పోలీసుల విచారణ

నవతెలంగాణ-పర్వతగిరి

ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగళ్‌బోడుకు చెందిన మాలోత్ సంతోష్, వీరన్నలకు చెందిన వరి ధాన్యాన్ని ఆదివారం రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు చోరి చేయగా సుమారు 5 ట్రాక్టర్ల లోడు ధాన్యం పోయిందని బాధితులు తెలిపారు. ఈ సమాచారం 'నవతెలంగాణ'లో సోమవారం ప్రచురితమైంది. దీంతో విషయం తెలుసుకున్న పర్వతగిరి పోలీసులు సోమవారం విచారణ చేపట్టారు. రైతులు మాలోత్ సంతోష్,వీరన్నల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొ ని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎస్ఐ వెంకన్న తెలిపారు.



'మిషన్ భగీరథ' సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- వరంగల్ కలెక్టర్ పీ.ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం ఎన్ఐటి దర్గారోడ్‌లోని డిఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పీ.ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాల మేరకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక లు తయారు చేస్తుం దని, ప్రస్తుతం అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరిపోతుందా? అధికంగా అవసరముందా? అనే విషయాలు తెలుసుకునేందుకు సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీఓలు, ఏపీఓలు, ఏపీఎం లు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయితీ సెక్రటరీలు, ఈజీఎస్, సీసీ ఐకేపీలను సర్వేఅధికారులుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లా మొత్తం 625 మంది సిబ్బంది కి శిక్షణ ఇచ్చామని 323 జీపీలు, సుమారు ఇళ్లు 1, 23, 894. ఈ సర్వే ద్వారా జిల్లాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఎన్ని, నీరు వస్తుందా? లేదా అనే వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, సిబ్బంది ప్రతి ఇంటింటి కి వెళ్లి నల్లా కనెక్షన్లు చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలు మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని అన్నా రు. ప్రతీ ఆపరేటర్ రోజుకు 25 నుండి 50 వరకు అప్లికేషన్లు,10 రోజుల్లో పూర్తి చేయాలని, ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాల ని ఆదేశించారు. అనంతరం జిల్లా నుండి మొబైల్ అప్లికేషన్ పై హైదారాబాద్‌లో శిక్షణ పొందిన మాష్టర్ ట్రైనర్ల చే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ పై వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈ, ఇంచార్జి డిపిఓ రామిరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ వెంకట రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల తమ సమస్యలపై కలెక్టర్‌కు మొత్తం (81) వినతులు సమర్పించారు. రెవెన్యూ శాఖకు సంబంధించినవి (55), పౌర సఫరాల శాఖ 4, వైద్య ఆరోగ్య శాఖ 4, సంక్షేమ శాఖ 4, ఇతర శాఖలకు సంబంధించినవి (14), మొత్తం 81 దరఖాస్తులను జిల్లా కలెక్టర్, డీఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవోలు సితం దత్తు, కృష్ణవేణిలతో కలిసి దరఖా స్తుల స్వీకరించారు.

ఈ ప్రజావాణి లో వచ్చిన దరఖా స్తులను మానవతా దృక్పథంతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్లాస్టిక్ నియంత్రణ మార్పు అధికారుల నుండే రావాలి

పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించేం దు కు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల ఉద్దేశిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నియంత్రించే మార్పు ముందు జిల్లా అధికారుల నుండే రావాలని తద్వారా మండలగ్రామస్థాయిలో పూర్తిగాని యంత్రించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్లాస్టిక్‌ను నియంత్రించాలని, దానికి ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియో గించాలన్నారు.

ఖరీఫ్‌లో వరి, పత్తి, మక్కల సాగు పెంపుకు ప్రణాళిక

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వానాకాలం పంటల సాగుకు సంబంధించి హన్మకొండ జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న సాగును పెంచడానికి వ్యవసాయ శాఖాధికారులు ప్రాముఖ్యతనివ్వనున్నారు. 2024-25 వానాకాలం సీజన్ పంటల సాగుపై హన్మకొండ జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ప్రణాళికను రూపొందించారు. ఇందులో పంటల సాగును పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. 2023 వానాకాలంలో జిల్లాలో మొత్తంగా 2 లక్షల 33 వేల 281 ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. ఈ ఏడాది వానాకాలంలో జిల్లాలో 2 లక్షల 40 వేల 220 ఎకరాల్లో పంటలను సాగుచేయాలని ప్రణాళికలో పేర్కొన్నారు. హన్మకొండ జిల్లాలో గత ఏడాది వానాకాలంలో 2 లక్షల 33 వేల 281 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. జూన్‌లో నైరుతి రుతుపవానాలు జిల్లాలో ప్రవేశించే అవకాశముండడంతో వానాకాలం సీజన్‌లో జిల్లాలో ఏఏ పంట ఏ మేరకు పండించాలో ఆ మేరకు వానాకాలం ప్రణాళికను వ్యవసాయ శాఖ రూపొందించింది. ఈ మేరకు ఈ వానాకాలం సీజన్‌ఓ 2లక్షల40 వేల 220 ఎకరాల్లో పంటలను సాగు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు అవసరమైన వివిధ రకాల పంటల విత్తనాలకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చే పలు రకాల విత్తనాలపై సబ్సిడీపై ఇస్తుండగా, ప్రైవేటు విత్తన డీలర్లు ఇప్పటికే మార్కెట్‌లో స్టాక్ తెచ్చి పెట్టుకున్నారు. వర్షాలు ప్రారంభం కాగానే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి నాటడానికి దుక్కులుదున్ని సిద్ధంగా వున్నారు.

పంటలు	గత వానాకాలం సాగు విస్తీర్ణం	2024 వానాకాలం ప్రతిపాదిత సాగు విస్తీర్ణం
వరి	1,45,943	1,48,400
మొక్కజొన్న	4,187	5,820
పత్తి	82,277	85,000
నూనె గింజలు	265.22	300
పప్పులు	608	700
మొత్తం	2,33,281	2,40,220

వరి, పత్తి, మొక్కజొన్న పెంపుకు సన్నద్ధం

గత వానాకాలం సీజన్‌లో సాగు చేసిన వరి, పత్తి, మొక్కజొన్న కంటే ఈ వానాకాలంలో సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి వ్యవసాయ శాఖాధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు రూపొందించిన ప్రణాళిక మేరకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు పనిచేసేలా వానాకాలంపు సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. నూనె గింజలలో నువ్వులు, వేరుశనగ, పొద్దు తిరుగుడు పంటలుంటాయి. పప్పులలో కందులు, మినుములు, పెసర తదితర పంటలుంటాయి.

వానాకాలంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖలు రూపొందించిన ప్రణాళికలకనుగుణంగా హన్మకొండ జిల్లాకు అవసరమైన ఎరువులను ఇప్పటికే ఆ రెండు శాఖల అధికారులు ఇండెంట్ పెట్టినట్లు అందుబాటులో వున్న బఫర్ స్టాకుతో ప్రస్తుతం ఎరువులకు ఇబ్బందలేమి లేవని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

వానాకాలంలో అవసరమైన ఎరువులు

యూరియా	డిఎపి	ఎన్‌పికె	ఎంఓపి
35,265	13,061	32,653	10,449.

రైతుల గన్ని సంచులకు చెల్లింపులు రెట్టింపు చేయండి

- ప్రభుత్వ జీవో నెం.396 ను అమలు చేయాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో రైతుల గన్ని సంచులకు వ్యాపారులు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.30 నుండి రూ.60లకు హెచ్చింపు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు కోరారు. ఈమేరకు సోమవారం హైదరాబాదులో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయిని కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా చందర్‌రావు మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లోకి రైతులు తమ మిర్చి, పత్తి పంటలను తెచ్చిన గన్ని సంచులకు ఆ పంటలను కొనుగోలు చేసిన వ్యాపారులు మార్కెట్ చార్జీల కింద డబ్బులు చెల్లిస్తారని అన్నారు. సదరు చెల్లింపులు రెండేళ్లకు ఒకసారిజిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ / జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్య క్షతన సమావేశమై చార్జీలను సమీక్షించి పెరిగిన ధరలకు అనుగుణంగా కొత్త ధరలను నిర్ణయించిఅమలు జరుపుతాసన్నారు. ప్రభుత్వ జీవో నెం.396 ప్రకారం 2017 జులై 4న నాటి వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ దయానంద్ సమావేశంలో నిర్ణయించి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారమే వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు ఇప్పటికీ రూ.30 చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో చిరిగిపోయినయనే పేరుతో కొన్ని సంచులకు వ్యాపారులు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. గత ఏడేళ్ల నుండి రైతుల గన్ని సంచులకు చెల్లించవలసిన చార్జీలను సమీక్షించలేదన్నారు.

జీవో నెం.396 ప్రకారం చార్జీలను 2019 - 2021, 2023 లో సమీక్షించి నిర్ణయించి నట్లయితే రైతులకు ఇప్పుడు గ్న సంచికి రూ.60 వచ్చి ఉండేవన్నారు. రైతుల గన్ని సంచులకు ధరలు పెంచకపోగా మరో ప్రక్క రైతులు చెల్లిస్తున్న దాడువాయి, హమాలి, గుల్లచాటవాలాలాంటి చార్జీలనుమాత్రం క్రమం తప్పకుండా ప్రతి రెండేళ్లకు ఒకసారి పెంచడం వల్ల ఈ ఏడు సంవత్సరాల కాలంలో రైతులపై రెట్టింపు చార్జీలు పెరిగాయన్నారు. రైతులకు రావలసిన చార్జీలను సమీక్షించి పెంచకుండా రైతులు చెల్లిస్తున్న చార్జీలు పెంచడం వల్ల రైతులకు ఏడేళ్ల కాలంలో సుమారు రూ.35 నుండి 40కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ ఉత్తర్వులు నెం.396 ప్రకారం రైతుల గన్ని సంచులకు ధరలు పెంచడంతోపాటు కొనుగోలు దారులు రైతులకు ప్రతీబస్తాకు చెల్లింపులు చేసే విధంగా తగినచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి కూస సంపత్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు బల్చుకూరి నర్సయ్య పాల్గొన్నారు.

రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నయీంనగర్

రోడ్డు భద్రతపై హనుమకొండ రవాణా శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రైవేట్ స్కూల్ యాజమానులు, బస్‌డ్రైవర్లు, అటెండర్లకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం అంబేద్కర్ భవన్‌లో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ హనుమకొండ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాదాల సతీష్ కుమార్ సమన్వయం చేయగా శాయంపేట మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ సాయి సీపీఆర్ గురించి వివరించారు. ఆపదసమయంలో సిపిఆర్ వలన చనిపోయే మనిషిని కాపాడవచ్చునన్నారు. హనుమకొండ అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన చర్యలు, ఆకస్మికంగా అగ్నిప్రమాదాలు జరిగితే ఎలా స్పందించాలో చాలా చక్కగా వివరించారు.




డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డ్రైవర్లకు తగు సూచనలు చేశారు, డ్రైవింగ్ చేసేటప్పుడు అజాగ్రత్తగా ఉండొద్దని, మద్యం సేవించి వాహనం నడపవద్దని, తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని, సీట్‌బెల్ట్ ధరించాలని రోడ్డుపై జరిగే ప్రమాదాలు ఎలా జరుగుతాయి, వాటిని తగిన జాగ్రత్తలు తీసుకొని ఎలా నివారించవచ్చో తెలియజేశారు.

ముఖ్యంగా స్కూలు బస్సు డ్రైవర్లు పిల్లలను తీసుకెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల బస్సులు నిబంధనలు తప్పక పాటించాలని, నిబంధనలు పాటించని బస్సులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు మాట్లాడుతూ అధికారుల సూచనలు తప్పక పాటిస్తామని డ్రైవర్లు అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా డీటీసీ డాక్టర్ శ్రీనివాస పుప్పాల చేతుల మీదిగా డ్రైవర్లు, పాదాచారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒక కరపత్రం రిలీజ్ చేసి, డ్రైవర్లకు ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి వేణుగోపాల్, వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

అదే విధంగా వడుప్సా హనుమకొండ సంఘం నుండి జ్ఞానేశ్వర్, రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, ఫరూక్ , తీగల శ్రీధర్, మండ శ్రీనివాస్, గూడెపు రమేష్, ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు .

ప్రజా సమస్యల పరిష్కారానికే డయల్ యువర్ ఎమ్మెల్యే

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-పర్వతగిరి

నియోజకవర్గంలో పేరుకుపోతున్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో గత 3 నెలలుగా డయల్ యువర్ ఎమ్మెల్యే అనే కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని కోడ్‌ను తొలగించడంతో సోమవారం నుంచి మీకోసం నిత్యం మీకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో మీకోసం డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 అని మీ ముందుకు తీసుకువస్తున్నట్లు వివరించారు. నియోజక వర్గ ప్రజలకు ఏ సమస్య ఉన్నా వెంటనేపై నంబర్‌కి సమాచారం అందిస్తే మీ సమస్య ఎన్ని రోజుల్లో పరిష్కారమయ్యేది తెలియజేస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఎవరు కూడా డబ్బులు ఖర్చు చేసుకొని రా వటం చాలాబాధ అనిపించి నేనే మీ దగ్గర మీకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో మీ డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన తెలిపారు.

టీఎస్ఆర్ఎస్‌లో నిలిచిన 'మిషన్ బగీరథ'

- అసంపూర్తిగా పైపులైన్ నిర్మాణ పనులు
- నెల రోజులు కావస్తు పట్టింపులేని అధికారులు
- రేపటి నుంచే బడులు ప్రారంభం
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



అధికారుల నిర్లక్ష్యం... పాలకుల పట్టింపులేనితనం ప్రజలకు శాపంగా మారింది. ప్రమాదాలు జరిగినప్పుడే స్పందించి హడావిడి చేసే అధికారులు గత నెలరోజుగా టీఎస్ఆర్ఎస్ ఆవరణలో మిషన్ భగీరథ పైపు లైన్ కోసం అధికారులు తీయించిన గోతులు విద్యార్థులకు ప్రాణసంకటంగా మారడంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. జూన్ 12వ తేదీ (రేపటి నుంచి) పాఠశాలల పునఃప్రారంభం చేయాలని ప్రభుత్వం అధికారికంగానే ప్రకటన విడుదల చేసింది. అందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఆ దిశగా అడుగులు వేయాల్సిన అధికారులు తమ విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వాస్తవరూపం దాల్చుతున్నాయి. ఇందుకు నిదర్శనమే హసన్‌పర్తి మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయమే నిదర్శనంగా మారింది. జూన్ 12 నుంచి విద్యార్థులు గురుకులానికి వస్తారని తెలిసి సంబంధిత ప్రిన్సిపాల్ అప్రమత్తమయ్యారు. గురుకుల విద్యాలయం ఆవరణలో మిషన్ భగీరథ పైపులైన్ పునరుద్ధరణ కోసం సంబందింత అధికారులు పెద్దపెద్ద గోతులు తీయడంతో డ్రైనేజీ పైపులైన్ కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో సంబంధిత మిషన్ భగీరథ పథకం అధికారులు గురుకుల పాఠశాల ఆవరణలో పైపులైన్ మరమ్మతు పనులు పూర్తి చేయకుండానే వదిలివేశారు.

దీంతో సంబంధిత ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి మిషన్ భగీరథ పథకం అధికారులకు మొరపెట్టుకున్నారు. గత నెల రోజులుగా పాఠశాల ఆవరణలో పైపులైన్ కోసం తీసిన గోతులు పూడ్చివేసి విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా చూడాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. అంతేకాకుండా మిషన్ భగీరథ పైపులైన్ పనులు చేస్తుండగా పాఠశాలకు సంబంధించిన డ్రైనేజీ పైపులైన్ కూడా పూర్తిగా దెబ్బతిందని వెంటనే సంబందిత మిషన్ భగీరథ పథకం ఉన్నతాధికారులు స్పందించి పనులు వేగవంతం చేసి పాఠశాల పునఃప్రారంభానికి ముందే అందించాలని కోరారు.

పట్టించుకోని మిషన్ భగీరథ ఉన్నతాధికారులు

పైపులైన్ పనులు విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని టీఎస్ఆర్ఎస్ హసన్‌పర్తి ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు మొరపెట్టుకున్నాడు. అయినప్పటికి సంబందిత అధికారులకు చెవిమీద పేనుపారినట్లు కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో పైపులైన్ కోసం తీసిన గోతులు పూడ్చివే యాలని, అలాగే పైపులైన్ పనులు చేస్తుండగా దెబ్బతిన్న డ్రైనేజీ లైన్ మరమ్మ తులు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై మిషన్ భగీరథ పథకం ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థుల ప్రాణాలకు సంకటంగా మారిందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికైనా సంబందిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గురుకులం ఆవరణలో ఉన్న మిషన్ భగీరథ ఓవర్‌హెడ్ ట్యాంకు నుంచి గ్రామాలకు వెళ్లే తాగునీటి సరఫరాను నిలిపివేసి ఆందోళనలను ఉధృతం చేస్తామని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు హెచ్చరిస్తున్నారు.

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com

కేయూ పరిపాలన భవనాన్ని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ

- యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ధర్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం కేయూ పరిపాలన భవనాన్ని ముట్టడించి పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్‌లు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ కి రెగ్యులర్ వైస్ ఛాన్స్‌లర్‌ను నియమించాలని, యూనివర్సిటీలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవని, సమస్యలపై మాట్లాడితే ఎవరు స్పందించడం లేదన్నారు.యూనివర్శిటీ మెస్‌లో కాంట్రాక్టర్ మెను పాటించకపో వడంతోపాటు నాణ్యమైన భోజనం, కూరలు అందించడం లేదన్నారు.

అనంతరం యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, హాస్టల్స్ డైరెక్టర్ స్పందించి వచ్చి అక్కడికి చేరుకొని విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, ఏ సమస్య ఉన్నా ఇక నుండి పరిష్కరించే విధంగా ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు శ్రీనాథ్, పృథ్వి, అతిరం, ప్రవళిక, అనూష, శిరీష, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావాణి' సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 111 ప్రజల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డిఆర్‌ఓ వైవి.గణేష్ , డిఆర్డిఓ పిడి నాగపద్మజతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా మున్సిపల్ , భూ సర్వే, ల్యాండ్ రికార్డ్స్ రెవెన్యూ, మెడికల్, హెల్త్ పరిధిలోని వచ్చిన అన్ని సమస్యల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ సాంబశివరావు, జెడ్పీసీఈఓ వేధావతి, జీఎం ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్, సివిల్ సప్లైస్ ఇన్చార్జి నరసింహరావు, ఐపిఆర్డిఈ భూపాల్, ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లాలో వింత ఘటన

- కోవెలకుంటలో వ్యక్తి యోగ నిద్ర
- మృతి చెందాడని స్థానికుల ఆందోళన
- అప్రమత్తమైన 108, పోలీసు సిబ్బంది

నవతెలంగాణ-హసన్‌పర్తి





హనుమకొండ పట్టణంలోని రెండవ డివిజన్ రెడ్డిపురం కోవెలకుంటలో ఓ వ్యక్తి సోమవారం ఉదయం 7గంటల నుంచి 12 గంటల వరకు నీటిలోనే యోగ నిద్రలో నిమగ్నమయ్యాడు. అది గమనించిన స్థానికులు స్థానికులు కేయూ పోలీసులకు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అప్రమత్తమైన 108 సిబ్బంది, పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ వ్యక్తి మృతి చెందిఉన్నాడనే కోణంతో స్థానికుల సహాయంతో ఒకరి చేయి మరొకరు పట్టుకొని బయటికి తీసే క్రమంలో అతను బతికి ఉండడం గమనించిన స్థానికులు, యోగాభ్యాసకుడు ఖంగుతిన్నారు. అతన్ని బయటకు తీసుకువచ్చి వివరాలు సేకరించారు. ఇతను నెల్లూరు జిల్లా కావలికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. కావలికి చెందిన ఇతను చెరువులోకి దిగి యోగనిద్రలో ఉండగా గమనించిన స్థానికులు చనిపోయాడని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు స్థానికుల సహాయంతో ఆ వ్యక్తిని చనిపోయాడని బయటికి తీస్తున్న క్రమంలో తాను లేవడంతో పోలీసులు అవాక్కయ్యారు. పోలీసుల సమయం 108 సిబ్బంది, స్థానికుల సమయం వృథా చేయడంతో కేయూ పోలీసులు ఆ వ్యక్తిని అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు సమాచారం.

కేతన్ ప్రైమ్‌స్కూల్‌లో నాణ్యమైన విద్య

- 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కేతన్ ప్రైమ్ స్కూల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. హంటర్‌రోడ్డులోని న్యూశాయంపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన కేతన్ ప్రైమ్ స్కూల్‌ను కార్పొరేటర్ మామిండ్ల రాజు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజు కు కేతన్ ప్రైమ్‌స్కూల్లో కరస్పాండెంట్ ఈశ్వర్‌కుమార్ పుష్పం అందజేసి స్వాగతం పలికారు. స్కూల్ కరస్పాండెంట్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాలలో నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు ఉత్తమ ఉపాధ్యాయులచే విద్య అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీ.శ్వేతా, ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్‌రావు, వడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం సతీష్‌కుమార్, వడుప్సా జోన్ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పొడిశెట్టి గణేష్ తల్లి రాజేశ్వరి అనారోగ్యంతో సోమవారం మరణించింది. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం శాయంపేటలో మేరగుర్తి కర్ణాకర్ తండ్రి సారయ్య ను పరామర్శించారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, యువజన నాయకులు బేర్గు రాకేష్, కొత్తగట్టు సాయి పాల్గొన్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నడికూడ



కుటుంబ సభ్యులు మందలించడంతో ఓ వృద్ధుడు జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రాయపర్తి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాయపర్తికి చెందిన సాంబరెడ్డి (59) మద్యంకు బానిసగామారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించక పోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం మందలించారు. దీంతో ఇంట్లో నుండి బయటకువెళ్లిన సాంబరెడ్డి మధ్యాహ్నం మార్త స్వామి వ్యవసాయ భూమిలోని చెట్టుకు తన లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానిక రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకునేలోపే మృతిచెందాడు.

మృతుడి సతీమణి సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు వేతనం పెంచాలి



- రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ ఆందోళనలు
- ఈనెల 11 నుండి జూలై 10 వరకు దశలవారి పోరాటాలు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-నయీంనగర్

మున్సిపల్ కార్మికులకు వేతనం పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల హనుమకొండ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ రాంనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. దేశాన్ని 10సంవత్సరాల పాటు పరిపాలించిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయడానికి పూనుకున్నదన్నారు. అలాగే భారత రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వర్తించే రిజర్వేషన్లను రద్దు చేస్తామని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటు వారికి ఇస్తామని బరితెగించి మాట్లాడారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల బహిరంగ సభలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తమ మంత్రివర్గ తాబేదారులు చేసిన ప్రచారాన్ని దేశంలోని కార్మికవర్గం, మేధావులు, ప్రజలు బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తూ ఇంకెప్పుడూ భారత రాజ్యాంగం జోలికి, రిజర్వేషన్ల జోలికి, మతోన్మాద చర్యలకు పాల్పడవద్దని ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకీ తగిన బుద్ధి చెబుతూ తీర్పుని ఇవ్వడం జరిగిందని విమర్శించారు.

అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడి మున్సిపల్ కార్మికులకు, గ్రామపంచాయతీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, నియంతృత్వంగా పరిపాలన చేసిన బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు సైతం కర్రు కాల్చివాతపెట్టి, గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ చిత్తుచిత్తుగా ఓడించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్మికుల సమస్యలు, కనీస వేతనాలు అమలు చేస్తామని కార్మికులు చేసిన పోరాటానికి మద్దతు పలికిన నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపుదల గురించి ఆలోచించడం లేదని దుయ్యబట్టారు. మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు రూ. 24 వేల కనీస వేతనం మున్సిపల్ కార్మికులకు పెంచిందని, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ ఈనెల 11 నుండి జూలై మొదటి వారం వరకు దశలవారీగా జూన్ 11 నుండి 15 వరకు కమిషనర్లకు మెమోరండాలి ఇవ్వాలని, జూన్ 16, 17 తేదీలలో ఎమ్మెల్యేలకు, ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలని, 18 నుండి 23 వరకు స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, జూన్ 26న కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్పొరేషన్‌లో స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి సీఐటీయూ పిలుపునిచ్చిందని తెలిపారు. జూలై మొదటివారంలో మున్సిపల్ పారిశుద్ధ్య, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ (452 మంది కార్మికుల, స్వచ్ఛ ఆటో కార్మికుల, మలేరియా కార్మికుల, ఫిల్టర్ బెడ్ కార్మికుల, కంప్యూటర్ ఆపరేటర్స్, హార్టికల్చర్ కార్మికుల) చలో హైదరాబాద్ పోరాటానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. వరంగల్ మహానగరంలో ఉన్న మున్సిపల్ అన్ని కేటగిరీల కార్మికులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నరేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఇమ్మడి సాగర్, ఓర్స్ అనిల్, పల్లపు అశోక్, ఆర్ శ్రీలత, జిల్లా కమిటీ సభ్యులు కోర్నెల్, మంద సువర్ణ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

తల్లిని చంపిన కొడుకు అరెస్ట్ : ఏసీపీ



నవతెలంగాణ-శాయంపేట

చింత చెట్టు వివాదంలో భార్యభర్తల మధ్య గొడవ జరుగుతుండగా అడ్డు వచ్చిన తల్లిని మంచంఅడ్డంపట్టేతో కొట్టిచంపిన తనయుడు మోతే తిరుపతి రెడ్డిని సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పరకాల ఏసిపి కిషోర్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ నిందితుడు మోతే తిరుపతి రెడ్డి అరెస్టును చూపుతూ వివరాలను వెల్లడించారు. మండలంలోని కొప్పులకు చెందిన బేతు జయపాల్ రెడ్డి ఇంటి ముందు ఉన్న గుంట స్థలాన్ని మూడు లక్షలకు మోతేతిరుపతిరెడ్డికి విక్రయించారు. ఈనెల 8న మధ్యాహ్నం జైపాల్ రెడ్డి ఆ స్థలంలో ఉన్న చింతచెట్టును గొడ్డలితో కొట్టి వేస్తుండగా, ఇంట్లో నిద్రిస్తున్న తిరుపతిరెడ్డి బయటకు వచ్చి స్థలంకొన్నానని చెట్టు ఎందుకు కొడుతున్నావని అడ్డుకున్నాడు. స్థలం అమ్మానని, చెట్టు అమ్మలేదని జైపాల్‌రెడ్డి తెల్పడంతో ఇరువురి మధ్య వాదన జరుగుతుండగా, తిరుపతిరెడ్డి భార్య నాగరాణి గొడవవద్దని తన భర్తను ఇంట్లోకి తీసుకెళ్లడంతో ఆమెతో గొడవపడి కొట్టే ప్రయత్నం చేస్తుండగా తిరుపతిరెడ్డి తల్లి అమృతమ్మ అడ్డుకోగా పక్కనే ఉన్న మంచం అడ్డంపట్టేతో తల్లి తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆటోలో పరకాల లలిత హాస్పిటల్‌కి తరలించినట్లు తెలిపారు. ఆమెను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని వరంగల్‌కు తీసుకెళ్లాలని తెలపడంతో, వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి ఆమె మరణించినట్లు ధృవీకరించారు. దీంతో నిందితుడు తిరుపతిరెడ్డి గోడ కూలి తన తల్లి చనిపోయినట్లుగా చిత్రీకరించే ప్రయత్నంచేయగా, గ్రామస్తులు పోలీసులకు సమాచారం చేరవేయడంతో పోలీసులు కొప్పుల గ్రామానికి చేరుకొని విచారణ చేపట్టగా తల్లిని తనయుడే కొట్టి చంపారని నిర్ధారించుకున్నారు. తల్లి హత్య విషయమై అమృతమ్మ కూతురు దూదిపాల రాణి ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రమోద్ కుమార్ కేసునమోదు చేసినట్లు తెలిపారు. సోమవారం నిందితుడు తిరుపతిరెడ్డి పోలీసులకు సరెండర్ కావడంతో, సంఘటనపై విచారణ చేపట్టగా మంచం అడ్డంపట్టేతో కొట్టడంతో మరణించినట్లు నిందితుడు ఒప్పుకోగా ప్రభుత్వ వైద్యాధికారి, పంచాయతీ కార్యదర్శిసమక్షంలో హత్యకు వినియోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ పంపినట్లు ఏసీపీ కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో పరకాల రూరల్ సీఐ పి. రంజిత్ రావు, ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్రస్థాయిలో పనిచేయాలి : సీఎండీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

టీజీఎస్పీడీసీఎల్ 16 సర్కిళ్ల పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు టెక్నికల్తో సోమవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.వీటిని నివారించుటకు సంస్థ అన్నిరకాల సంస్థాగత మార్పుల తో పాటుగా సర్కిళ్ల వారీగా డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ నోడల్ సేఫ్టీ అధికారులుగా నియమించి ఈ క్రింది చర్యలను పాటించుటకు ఆదేశించడం జరిగిందన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలకు , రైతులకు టీజీ ఎస్పీడీసీఎల్ సంస్థ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించుట భద్రత ప్రమాణాల పట్ల అవగాహన కల్పించి వాటిని పూర్తి స్థాయిలో అమలు పరిచేలా చర్యలు తీసుకోవడం టీజీఎస్పీడీసీఎల్‌లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ , సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షుస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ , వారికీ నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టికృషి అవసరమని సమర్థవంతంగా తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని, నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోని భద్రతా ప్రమాణాలను పెంచగలిగే సంస్కృతిని తీసురావాలని ఆకాంక్షించారు. టీజీ ఎస్పీడీసీఎల్‌ను జీరో విద్యుత్ ప్రమాదాల సంస్థగా తీర్చిద్దేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టామని తెలియచేసారు .

పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గోవిందాపూర్‌కు చెందిన నర్రా కిరణ్ కుమారుడు రాహుల్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న కిరణ్‌తో పాటు 2005-06 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ.25వేల నగదు అందించారు. ఈ కార్యక్రమంలో దాసి శ్రావణ్ కుమార్, రంగు రాజేష్, పైండ్ల భానుచందర్, బయ్యని కరుణాకర్, వైనాల అశోక్, కారింగుల కుమారస్వామి, సుమన్ పాల్గొన్నారు.

మండలంలో ముమ్మరంగా 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట'





నవతెలంగాణ-వేలేరు

మండలంలోని 14 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 19 వరకు హెచ్ఎంలు అ మ్మఆదర్శ పాఠశాల కమిటీలతో కలిసి ఇంటింటికి తిరిగి విద్యార్థులను నమోదు చేస్తున్నారు. మండలంలోని శాలపల్లిలో ఎంపీపీఎస్ హెచ్ఎం ఎర్ర తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్ర తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, రెండు జతల ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులచే బోధన, అభ్యసన ప్రక్రియ ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపి ఆర్థిక భారాన్ని మోయవద్దని, ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మందల స్వప్న, ఉపాధ్యాయులు జి.వాణి, అంగన్వాడి టీచర్ సరస్వతి, ఆయా రమ, కె.అశోక్, రవీందర్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరుతున్న పుస్తకాలు, నోట్‌బుక్‌లు ...

ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు ప్రభుత్వ ఎంపీపీఎస్, యుపీఎస్, జెడ్పీహెచ్ఎస్‌ల హెచ్ఎంలు తీసుకువెళుతున్నారు. జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభమవుతున్న దృష్ట్యా వేలేరు మండల విద్యా వనరుల కేంద్రం వేలేరులో మండల విద్యాశాఖ నోడల్ అధికారి జయసాగర్, జెడ్పిహెచ్ఎస్ వేలేర్ కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజన్న, ఉపాధ్యాయులు, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, వెంకటేష్, రాజ్ కుమార్‌లు ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్య, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.

నిబంధనలను అతిక్రమించే పాఠశాలలపై చర్యలు

- హనుమకొండ డీఈవో డాక్టర్ ఎండి.అబ్దుల్ హై

నవతెలంగాణ-సుబేదారి



జిల్లాలో నిబంధనలను అతిక్రమించిన ప్రవేట్ పాఠశాలలపై చర్యలుంటాయని హనుమకొండ జిల్లావిద్యాశాఖాధికారి ఎండి.అబ్దుల్ హై అన్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విద్యార్థుల నుండి నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజును వసూలు చేస్తున్నట్లు, ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లుగా అవసరం లేని అనేక వస్తువులను కొనేవిధంగా తల్లిదండ్రులను బలవంతం చేస్తూ వసూలు చేస్తున్నట్లుగా ఫిర్యాదులు రావడం జరిగిందని డిఈఓ పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ ఎక్కువ ధరలకు అమ్ముతున్నట్లుగా గమనించడం జరిగింది. అదేవిధంగా అనుమతి లేకుండా నడుపుతున్నట్లుగా సమాచారం ఉంది.

ఈ సందర్భంగా అన్నీ ప్రైవేట్ యజమాన్యలు నిబంధనలకు వ్యతి రేకంగా అధిక ఫీజులు వసూలుజేసినా, అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మినా, అనుమతిలేకుండా పాఠశాలను నడిపినా ఆయా యజమాన్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లావిద్యాశాఖాధికారి తెలిపారు.

ఎస్సారెస్పీ రోడ్డుకు అడ్డంగా ముళ్ళకంచె

- ఎస్సారెస్పీ డీఈ కార్యాలయం,పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- దారి కల్పించాలని రైతుల వేడుకలు



నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ భూములకు వెళ్లే ఎస్సారెస్పీ కాలువ దారిలో తోటి రైతులు వెళ్లకుండా దారికి అడ్డంగా రైతు ముళ్ళకంప వేశారు. పోలీసులకు సమాచారం అందించగా వారి ఆదేశాల మేరకు రైతులు కంప తొలగించడంతో, తిరిగి ముళ్లకంపవేసి రైతులను దూషించాడు. దీంతో రైతులు ఎస్సారెస్పీ డిఈకి విషయం విన్నవించి, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రైతులు అల్లేపు సునీల్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, సూరం శశిపాల్‌రెడ్డి, కొప్పుల కట్టయ్య, సమ్మయ్య, జున్నుతుల రంగారెడ్డి, దేవేందర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, బోనపల్లి నరసిం హారెడ్డి, జితేందర్‌రెడ్డితో పాటు మరికొంతమంది రైతులు తెలిపిన కథనం ప్రకారం... మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన రైతులు గట్లకానీపర్తి శివారులోని ఎస్సారెస్పీ 2ఎల్- 3ఆర్- డిబిఎం 31 పరిధిలో వ్యవసాయ భూములు కలవు. అదే గ్రామానికి చెందిన ఏక్కటి మోహన్‌రెడ్డి రైతుకు సర్వేనెంబర్ 346 లో వ్యవసాయ భూమి ఉండగా, తోటి రైతులు వెళ్లకుండా గత ఐదు రోజుల క్రితం ఎస్సారెస్పీ కాల్వ రోడ్డుపై ముళ్లకంచె వేశాడు. దీంతో రైతులు ఇదే విషయమై ఈనెల 6న డయల్ 100కు కాల్ చేయడంతో పోలీసులు చేరుకొని ఎస్సారెస్పీ కాల్వ రోడ్డు ప్రభుత్వ భూమి కాబట్టి ముళ్ల కంపను తొలగించి వెళ్లాలని రైతులను ఆదేశించారు. దీంతో రైతులు ముళ్ళకంపను తొలగించడంతో రైతు మోహన్ రెడ్డి తోటి రైతులను దుర్భషలాడినట్లు తెలిపారు.

శని, ఆదివారాలు సెలవుదినం కావడంతో రైతులు సోమవారం హసన్పర్తి మండలం చింతగట్టు ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయంలో డి ఈ అబ్దుల్ ఖాదర్‌కు విషయాన్ని విన్నవించి ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. దీంతో డి ఈ సర్వే నెంబర్ మ్యాప్‌ను రైతులకు అందించాడు. మ్యాప్ ఆధారంగా తాము స్థానిక పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు తెలిపారు. ఎస్సారెస్పీ కాలువ ప్రభుత్వ స్థలమని, కాలువ రోడ్డుపై ముళ్ళకంప వేసిన రైతుపై విచారణ చేపట్టి, ఎస్సారెస్పీ కాల్వరోడ్డుగుండా పంట క్షేత్రాలకు వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ ములుగు రోడ్డు లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ హన్మకొండ బిక్షపతి జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు లాంటి శుభకార్యాలకు పార్టీల పేరుతో వేలాది రూపాయలు దుర్వినియోగపరచకుండా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, అనాథాశ్రమంలోని పిల్లలకు, మానసిక వికాస కేంద్రంలోని దివ్యాంగులకు ఒక పూట ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్నె రాజు, రాజేందర్, డప్పు శ్రీకాంత్, శివ ,ప్రణయ్, సందీప్, నరేష్, రమేష్ పవర్, కార్తీక్, జలపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను సోమవారం డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అంద జేసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

స్టేషన్ ఘనపూర్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ యువజన విభాగం అధ్యక్షుడు బస్వగాని అనిల్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్వాయు ఉద్యోగాల ఎంపిక పరీక్ష కోసం అవివాహిత పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 8 ఉదయం 11గంటల నుంచి 28న రాత్రి 11గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ పరీక్ష తేది అక్టోబర్ 18నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విద్యా బోర్డుల నుంచి గణితం, ఫిజిక్స్, ఇంగ్లీష్‌తో ఇంటర్మీడియెట్, తత్సమాన పరీక్షలో కనీసం 50శాతం మార్కులు, ఆంగ్లంలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. (లేదా) ఇంజనీరింగ్‌లో (మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ఆటోమొబైల్/కంప్యూటర్ సైన్స్/ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) మూడేళ్ల డిప్లొమా కోర్సులో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత, డిప్లొమా ఇంగ్లీష్‌లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత, నాన్ వొకేషనల్ సబ్జెక్టుతో రెండేళ్ల వొకేషనల్ కోర్సులో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని వివరించారు. రిజిస్ట్రేషన్, పరీక్ష రుసుము రూ.550 అని తెలిపారు. మరిన్ని వివరాలకు https://agnipathvayu.cdac.in వెబ్ సైట్ ద్వారా సంప్రదించి, దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేడు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

కళాశాల కరస్పాండెంట్ రాజు

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నేడు (మంగళవారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థులకు, నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పించడం కోసం జనగామలోని ఎస్ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు ఈ జాబ్ మేళాలో యాక్సిస్ బ్యాంకు, భారతి ఎక్స్, స్విగ్గి ఇన్‌స్టామార్ట్ మొదలగు కంపెనీ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఇంటర్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి 30ఏండ్లలోపు వారు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కొరకు 6305856454 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి, బడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ప్రజలకు తెలియజేసేందుకు ఉద్దేశించిన 'బడిబాట కార్యక్రమం'పై రాసి, పాడిన పాటను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గానుగపహాడ్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రవీందర్, యశ్వంతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు వసంత కలిసి ఈ పాట పాడి రికార్డింగ్ చేయించారని డీఈఓ రాము, కలెక్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారిని అభినందిస్తూ ఈ పాటను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో వినిపించాలని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వారి తల్లితండ్రులకు తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ సేవల కోసం సభ్యుల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-జనగామ

సమాజంలోని అవసరార్థులను ఆదుకోవడానికి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పెంచేందుకు అనుగుణంగా లయన్స్ సభ్యుల సంఖ్య పెరగాలని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. జనగామలోని సాన్ మెరియా హైస్కూల్లో నిర్వహించిన రీజియన్ 6, 7, 8 క్లబ్ సారథుల శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. రీజియన్ చైర్మన్‌లు ఆర్. వెంకట్ రెడ్డి, కె. భాస్కర్‌రెడ్డి, సిహెచ్. రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిబిరంలో మహబూబాబాద్, తొర్రూరు, పాలకుర్తి, జనగామ, చేర్యాల ప్రాంతాల నుండి లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ సారథులైన అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులుగా ఎన్నికైన లయన్ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్‌లు పి. జయహరి, ఆర్. ప్రవీణ్ కుమార్, శ్రీభాష్యం రఘు, బజ్జూరి వేణుగోపాల్, రీజియన్ కార్యదర్శులు పీవీ ప్రసాద్, కన్న శ్రీనివాస్, పి. వెంకట్‌రెడ్డి, జిల్లా క్యాబినెట్ అదనపు కార్యదర్శి అనుమాల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పత్తి, వరిసాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని అభ్యాతాండ గ్రామపంచాయతీ పరిధిలో పత్తి, వరి సాగుపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారి విజయరెడ్డి అవగాహన కల్పించారు. సోమవారం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా వరి నారు ముడతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ కందిని పత్తిలో అంతర పంటగా వేసుకోవాలని సూచించారు. రైతులు ఏదైనా పంట సాగు చేసే మదు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవ్య రైతులు పాల్గొన్నారు.



'కడియం'ను కలిసిన ఇప్పగూడెం గ్రామస్తులు

గ్రామ సమస్యల్ని పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వరంగల్ ఎంపీగా కడియం కావ్య గెలుపొందగా మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పల్లె రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. గ్రామంలో సమస్యల్ని పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించి సమస్యల్ని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కడియం హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందపురం అనిల్, గొడుగు రాజు, కొండం రాజు, ఆకుల శ్రీను, డ్రైవర్ మల్లయ్య, బొంకూరి ప్రహ్లాద, పిట్టల మధు, నాగబండి సంతోష్, కాంసాని మల్లారెడ్డి, సింగాపురం ఐలయ్య, గోడిశాల నాగేందర్ పాల్గొన్నారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) నాయకులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు

చిల్పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న పెండింగ్ భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ అందజేశారు. ఈ ధర్నాకు ఆ ఆ పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడారు. రెండేండ్ల నుంచి తహశీల్దార్ కార్యాలయంలో రైతుల భూ సమస్యలను పరిష్కరించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఈ సమస్యపై తహసీల్దార్‌ను ఆ పరిధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నిస్తే ప్రజల కోసం పని చేసే సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాదం రమేష్‌పై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. పార్టీ అధికారులకు ఎన్నడూ వ్యతిరేకం కాదన్నారు. అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్లు చేసే సందర్భంలో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం చెప్పకపోవడం వల్ల రైతు కుటుంబాల మధ్య తగాదాలు వస్తున్నాయని ఆరోపించారు. రైతులు తమ అవసరాల కోసం, పోలియో పహనీ నకలు, పొజిషన్ సర్టిఫికెట్స్ కావాలని అడిగితే ఇవ్వడం లేదన్నారు. మండలంలో భూ సర్వేయర్ పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు పోల్ సంపత్, అపరాధపు రాజు, గుంటి భీమయ్య, బి. మహేష్, డి చిన్న ఐలయ్య, నలిమెల శంకర్, వెలిశాల సమ్మయ్య, సుంక రాజు, సాదం రాజు, ఊరడి మల్లయ్య, నలిమేల రవి, గోలి రాజు, గోలి శంకర్, గట్టయ్య పాల్గొన్నారు.

బదిలీ, పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి : యూటీఎఫ్

నవతెలంగాణ-జనగామ



ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో భాషోపాధ్యాయులు, వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టులు ఉన్నతీకరణ జరిగిన సందర్భంలో ధ్రువ పత్రాల పరిశీలనలో జనగామ జిల్లా విద్యాధికారి రాముకు టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమం కోసం అప్లై చేసుకున్నవారి ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. సీనియార్టీ జాబితాలను త్వరగా ప్రకటించాలన్నారు. ఈ ప్రక్రియ సెప్టెంబర్‌కు కొనసాగింపుగా జరుగుతుందని, ఈ మధ్య 9నెలలో కొంతమంది ఉపాధ్యాయులు అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వారికి బదిలీలలో ప్రాధాన్యత కొరకు మెడికల్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలన్నారు. తప్పుడు ధ్రువపత్రాలు అందజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కృష్ణ, బాధ్యులు కనకయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ప్రభుత్వ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో ఉన్నతశ్రేణి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఏయే విభాగంలో వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో 8మంది వైద్యులు అందుబాటులో ఉండాలి కానీ, ఐదుగురు వైద్యులు ఎలాంటి కారణం లేకుండా విధులకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సెలవు అనుమతి కూడా లేకుండా వైద్యులపై వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ చేసి మాట్లాడి, నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక వసతుల కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే డయాలసిస్ సెంటర్ మంజూరీ అయిందని, ప్రసూతి మహిళలకు ప్రత్యేక వార్డులు, 100పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని, త్వరలోనే అన్నివిధాలా అభివద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవ తెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా (21) అర్జీలను స్వీకరించి, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డీడబ్ల్యూఓ జయంతి, డీపీఓ వినోద్ కుమార్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా ఇసుక తీత నిలుపుదల : కలెక్టర్

ప్రాజెక్టు నిర్మాణ పనులకు సేకరిస్తున్న ఇసుక తీతను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో దేవరుప్పల మండల ప్రజలు ఇసుకతీతపై జిల్లా కలెక్టర్‌కు ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చి వినతిపత్రం అందజేశారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుండి సేకరిస్తున్న ఇసుకను నిలుపుదల చేయించాలని కలెక్టర్‌ను కోరారు. ఇసుకతీత ద్వారా మండలంలో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయని, పంట పొలాలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని ఇసుకతీతను నిలుపుదల చేయించాలని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఇసుక తీతను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్టు ప్రకటించారు. భూగర్భ జలాలు ఇంకిపోకుండా, పంట పొలాలు ఎండిపోకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్‌సింగ్, ఆర్డిఓ కొమరయ్య, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జల శాఖ, గనుల శాఖ అధికారుల సాంకేతిక బందం పర్యటిస్తుందని, అధికారుల బందం అందజేసిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్ రోహిత్ సింగ్ జిల్లా అధికారులు, దేవరుప్పల మండలం ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోస్ యూనియన్ నేతలు

జనగామ జిల్లాలో ఎలాంటి అలజడులు లేకుండా శాంతియుతంగా ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించినందుకు కలెక్టర్ వరిజ్వాన్ భాషా షేక్ ను సోమవారం ఆయన కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ జనగామ జిల్లా నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించిన ప్రతి ఉద్యోగికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్, జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు రాజనర్సయ్య, కోశాధికారి ఎండి హఫీజ్, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, ఉప్పలయ్య, నాగార్జున, మధు తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరం

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-జనగామ



నేటి సమాజంలో విద్యతో పాటు ఆత్మ రక్షణకు కరాటే లాంటి విద్యలు ఎంతో అవసరమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్ ఆదేశాలతో మాస్టర్ ఓరుగంటి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఎదుగుదలకు, శరీర దఢత్వానికి, కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు శ్రీభాష్యం శేషాద్రి, ఇర్రి మల్లారెడ్డి, రాజకీయ విశ్లేషకులు తాటి కుమార్ లు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్ ఫోన్ కు అలవాటుతున్నారని, సెల్ ఫోన్ మోజులో పడకుండా తల్లిదండ్రులు కరాటే లాంటి విద్యలు నేర్పించడం పట్ల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు శ్రద్ధతో కరాటే నేర్చుకొని దేశ రక్షణ కు పాటు పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ కార్తీక్, రాజు, అక్షిత్ మణివర్ధన్, ప్రణయ్, చంద్రహాస్ పాల్గొన్నారు.

నేడే బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీడ్రా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 1వ తరగతి, 5వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈనెల 11న నిర్వహించే లక్కీ డ్రాకు హాజరు కావాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివద్ధి అధికారి కే దయానంద రానణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో తీసే ఈ డ్రాకు ఉదయం 10:30 వరకు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ జనగామ

జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్, ఎం నరసింహారెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపుతుందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, శ్రీనివాసరెడ్డి, విద్యారాణి, నరేందర్, ఎస్. లలిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి శివరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు లింగాల ఘణపురం మండల ఇన్‌చార్జి బూడిద సదానందం, కుందారం ఎంపీటీసీ రజిత, ఉపేందర్, లింగాలఘణపురం ఎస్సీసెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్, మండల నాయకులు ఎనగందుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన మహేష్ తల్లి రాములమ్మ సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా నాయకులు, లింగాలఘనాపురం కంటెస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొండబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయ రాజు, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ కొండబోయిన సంపత్, ఎంపెల్లి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాలు

గ్రామ చైతన్యానికి దేవాలయాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ విద్యాలయాలు, గ్రామ చైతన్యానికి దేవాలయాలుగా నిలుస్తున్నాయని గుండాల గడ్డ మాజీ సర్పంచ్ దస్మహరి నాయక్ అన్నారు సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పిహెచ్ఎస్ అమనగల్, ఎంపీపీ ఎస్ అమనగల్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అమనగల్ పరిధిలోని గుండాలగడ్డ తండాలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా 15మంది విద్యార్థులు పాఠశాలలో చేరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుగులోతు సత్య శంకర్ ఉపాధ్యాయులు బలాస్టి. రమేష్ ,భుక్య .బాలాజీ, కారిపోతుల. యుగంధర్, ఎం. శ్రీనివాస్, ఎండి. ఉస్మాన్ ,ఎస్ . హైమ, జి. అరుణ, షమీం ప్రజలు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎస్‌బీఐ మేనేజర్

నవతెలంగాణ నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్‌గా ఎల్ శ్రీనివాస్ సోమవారం విధుల్లో చేరారు. శ్రీనివాస్ భూపాలపల్లి బ్రాంచ్‌లో విధులు నిర్వహించి బదిలీపై ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన పర్వతం రాజేష్ శాయంపేట బ్రాంచ్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్ హరి సిబ్బంది పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు మెడికల్ షాపు దగ్ధం

సుమారు రూ.15 లక్షలు నుంచి 20 లక్షలు నష్టం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం స్టేషన్ మార్కెట్ రోడ్‌లో గల గ్రామీణ వైద్యులు వెంకటేశ్వర్లు ప్రథమ చికిత్స కేంద్రం. దానికి అనుబంధంగా ఉన్న సాయిరాం మెడికల్ స్టోర్ ఆదివారం రాత్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ మెడికల్ షాపులో సుమారుగా రూ.15నుంచి రూ.20లక్షల స్టాకు మెడిసిన్స్ ఉన్నట్టు తెలిపారు. వాటికి సంబంధించిన రశీదులు కూడా మంటల్లో కాలిపోయినట్టు బాధితులు తెలిపారు. బాధిత ఆర్ఎంపీని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం నాయకులు కోరుతున్నారు.

ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్

నవతెలంగాణ-బయ్యారం

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీడీఎస్‌యూ నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్, పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేయడంతో పాటురి జిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25శాతం ఉచితంగా విద్యను అందించాలని కోరారు. సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు, దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమ వారం పాఠశాల విద్యార్థులకు ప్రభు త్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలను, ఒక జత ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సూదగాని మాధవి, ప్రధానో పాధ్యాయురాలు తిరునగరి స్వాతి, వీఏవో రజిత, సహఉపాధ్యాయురాలు హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com

గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్‌లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌తో పాటు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రీవెన్స్‌లో (113) దరఖాస్తులు వివిధ సమస్యలపై రాగా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ గ్రీవెన్స్‌లో సీఈఓ నర్మద, జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను వేర్వేరుగా కలిసిన నాయకులు



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికల అనంతరం మహబూబాబాద్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు వేరువేరుగా కేసీ ఆర్‌ను కలిశారు.ఈ నెల 9న మాజీ ఎంపీ మాలోతు కవిత ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను కలివారు. తాజాగా సోమవారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మాజీ ఎమ్మెల్యే భానుశంకర్ నాయక్, సీతామహాలక్ష్మి దంపతులు కేసీఆర్‌ను కలిశారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాభవం, మానుకోటలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఓటమి తర్వాత ఇదే మొదటిసారి కలిశారు. త్వరలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కూడా కేసీఆర్‌ను కలువనున్నట్టు సమాచారం.



నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

పరీక్షలో అవకతవకలపై విచారణ జరిపించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, మళ్లీ నీట్ పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ నెల 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 67మందికి 720మార్కులకు గాను 720మార్కులతో ఆల్ ఇండియా మొదటి రావడం, అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుంచి ఉండటం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా తీవ్రమైన అనుమానాలకు దారి తీసిందని అన్నారు.గతేడాది ఇద్దరికీ, అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు వచ్చిందన్నారు.అయితే ఈ ఏడాది ఇంత మందికి ఎలా వస్తాయని ప్రశ్నించారు. దీనిపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అవకతవకలకు కారణమైన వారిని తక్షణమే తొలగించాలని డిమాండ్‌చేశారు.కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, నాయకులు గుండ్ల రాకేష్, మహేష్, మనోజ్ పాల్గొన్నారు.



వైద్య సేవల ధరల పట్టిక ఏర్పాటు చేసుకోవాలి

ప్రైవేట్ ఆస్పత్రిలో డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మహబూబాబాద్

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 201 ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్య సేవల రేట్ల పట్టిక పెట్టాలని, అందులో పని చేసే వైద్యులు, సిబ్బంది విద్యా అర్హతలు ప్రకటించాలని డీఎంఅండ్‌హెచ్ఓ కళావతిబాయి ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కళావతిభాయి మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ హాస్పిటల్, రమేష్‌చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రుల యాజమాన్యాలను కోరారు. ప్రతి ఆస్పత్రిలో ఓపి, సర్జరీలు వైద్యపరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించారు. ప్రతి హాస్పిటల్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుండా ఆస్పత్రిని నిర్వహిస్తే, వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలు పాటించకుంటే సీజ్ చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు మంగమ్మ, ఆరోగ్య విద్య బోధకులు మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపుల్లో ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని రైతుమిత్ర విత్తనషాపు, రామచంద్రపురంలోని సనా ట్రేడర్స్, శ్రీరామ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులలో టాస్క్‌ఫోర్స్ టీం సోమవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ఫార్మా డీటెయిల్ రిజిస్టర్, ఇన్వాయిస్ బిల్స్, క్యాష్ బిల్స్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, స్టాక్ బోర్డ్, ప్రైస్ బోర్డ్, జియో టి సర్టిఫికెట్లు పరిశీలించారు. ఏ కంపెనీ నుంచి ఎక్కడి నుండి సీడ్ వచ్చాయని క్షుణ్ణంగా పరిశీలించారు. రామ చంద్రాపురంలోని శ్రీరామ ఫెర్టిలైజర్ అండ్ సీడ్స్ గోదామును తనిఖీ చేశారు.అనంతరం టాస్క్‌ఫోర్స్ టీం ఎస్సై జి. ఉపేందర్, మండల వ్యవసాయ అధికారి బానోతు రాంజీ నాయక్ పాల్గొని పలు సూచనలు చేశారు. రోజువారి వీధిగా స్టాక్ బోర్డ్ మైంటైన్ చేయాలని, ఉప్పలపాడు, వెంకటాపురం, బాలాజీ పేట, గౌరారం, నర్సాతండా, సంగ్యాతండా, చొక్లతండాల్లో అపరిచిత వ్యక్తులు వచ్చి మొబైల్ వాహనాలపై గ్రామాల్లో అమాయక రైతులకు పత్తి, మిర్చి విత్తనాలు అమ్ముతున్నారని, కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



రోగులతో దురుసుగా ప్రవర్తించొద్దు

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్య సాయం పొందేందుకు వచ్చిన రోగులతో వైద్య సిబ్బంది దురుసుగా ప్రవర్తించొద్దని, రోగలను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ జిల్లా ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బందిని హెచ్చరించారు. సోమవారం ఎమ్మెల్యే మురళీనాయక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను, ఆస్పత్రిలోని సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు సిబ్బందితో సమావేశమయ్యారు. ఆస్పత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సలు, ఎమర్జెన్సీ ఐసీయూ ఎస్ఎన్‌సియు, ఆరోగ్య మిత్ర, టీబీ, ఎయిడ్స్ రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యులు జగదీష్, మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేష్ వైద్యులు పాల్గొన్నారు.

ప్రై'వేటు' విద్య దందా ఆగేదెట్లా..?

ప్రభుత్వ ఉత్తర్వులు భేఖాతారు

యాజమాన్యం ఆధీనంలోనే అమ్మకాలు

వారు చెప్పిన ధరకే స్టేషనరీ

'కార్పొరేట్'కు కొమ్ముకాస్తున్న అధికారులు

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



నవతెలంగాణ-మహబూబాబాద్

సదువు సారదు బల్సాలు దోషడు అన్న చందాగా మారింది మహబూబాబాద్ జిల్లాలో ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల పరిస్థితి. వారి పాఠశాల విద్యా ట్యూషన్ ఫీజుల కంటే యూనిఫామ్, స్టేషనరీ, పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బస్సు చార్జీల ఖర్చు తడిసి మోపడవుతున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థల ప్రక్షాళనకు ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి.అమలు చేయాల్సిన విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థలతో కుమ్మక్కు కావడంతో పేద విద్యార్థులకు చదువు అందనంత దూరంగా వెళ్తోంది.

ప్రైవేటు విద్యాసంస్థల్లో పుస్తకాలు, స్టేషనరీ అమ్మొద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ అమలు కావడం లేదు. ప్రవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఎమ్మార్పీ ధరలను గాలికొదిలి తమ టాక్స్ కలుపుకొని అత్యధిక ధరలకు పుస్తకాలు, స్టేషనరీ సామాగ్రి సామాగ్రి అమ్ముతున్నారు. అయినప్పటికీ ఈ తతంగాన్ని పట్టించుకునే నాథుడే లేడు. ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు వారికి అవసరమైన పుస్తకాలు యూనిఫామ్‌తో పాటు అన్ని రకాల స్టేషనరీ సామాగ్రి వారి వద్దనే కొనుగోలు చేయాలనే నిబంధన విధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారు.దీంతో పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రులు మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పుస్తకాలు కొనాలని ముందస్తు మెసెజ్‌లు

జూన్ 12వ తేదీన పాఠశాలలు ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉండగా కొన్ని విద్యాసంస్థలు ముందస్తుగా పదో తేదీనే విద్యార్థుల తల్లిదండ్రులకు మెసెజ్‌లు పంపుతూ పిల్లలను పాఠశాలలకు పంపాలని, పుస్తకాలు స్టేషనరీ సామాగ్రి కొరత ఉందంటూ తల్లిదండ్రులకు మెసెజ్‌లు పెట్టడంతో ఆర్థికంగా పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ అప్పులు తెచ్చి మరీ పుస్తకాలు, యూనిఫామ్‌లు కొనుగోలు చేస్తున్నారు.

ఒక్కో పాఠశాలలో ఒక్కో సిలబస్

జిల్లాలోని సన్నా చిన్న కారు ఇంగ్లీష్ మీడియం సీబీఎస్సీ పాఠశాలలు మొదలు కార్పొరేట్ విద్యాసంస్థల వరకు ప్రభుత్వ అకాడమీ పుస్తకాలను పక్కనపెట్టి తమ సొంత అకాడమీ పుస్తకాలను అమలు చేస్తున్నారు. ప్రభుత్వ అకాడమీ పుస్తకాలు కేవలం రూ.2వేలకు వస్తుండగా ప్రైవేటు విద్యాసంస్థల ప్రత్యేక సిలబస్ పుస్తకాలు ఒక్కో తరగతికి 10నుంచి 20వేల రూపాయల వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఆ పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు కూడా ఉండడం లేదు. వారు చెప్పిందే ధర, తల్లిదండ్రులు ఇచ్చిందే లెక్క అంటూ పుస్తకాలు, నోటు పుస్తకాలు, తదితర సామగ్రి తమకు ఇష్టమొచ్చిన ధరలకు అమ్ముకుంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అని తల్లిదండ్రులు విద్యాశాఖపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో 8, 9, 10వ తరగతికి సంబంధించిన ఐఐటీ సిలబస్ పుస్తకాలను ఒకేసారి రూ.30వేలకు కొనుగోలు చేయాలని నిబంధన కూడా పెట్టారు. అలా పుస్తకాలు కొనుగోలు చేస్తే మూడేండ్లు తమ పాఠశాలలో చదువుతారని యాజమాన్యాలు ఎత్తుగడ వేస్తున్నారు.

పాఠశాలలోనే యూనిఫామ్ కొనుగోలు చేయాలి

జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఒక్కో పాఠశాల ఒక్కో రకమైన యూనిఫామ్స్, బ్యాగులు, బెల్టులు, టైలు, బ్యాడ్జీలు, బూట్లు, జేబు, షోల్డర్ స్టిక్కర్లు, ఐడి కార్డులు అమలు చేస్తున్నారు. ఒక పాఠశాలకు సంబంధించిన వస్తువులు ఇంకో పాఠశాలకు పనికిరావు. ఇదే అదునుగా భావించి ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు తమ ఆధీనంలోనే అన్ని రకాల యూనిఫామ్ సామాగ్రి విక్రయిస్తూ అధిక ధరలకు దండుకుంటున్నారు. యూనిఫామ్స్, బూట్లు, టై,బెల్ట్, ఐడీ కార్డు అన్ని కలిపి అవి మరో పదివేల నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు.

అక్రమంగా అదనపు ఫీజులు వసూలు

కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు పాఠశాలలో నిర్ణయించిన ట్యూషన్ ఫీజుల కంటే అధికంగా పరీక్షల ఫీజుల పేరుతో వసూలు చేస్తున్నారు పాఠశాలలో చేరే ముందు అడ్మిషన్ ఫీజు, అప్లికేషన్ ఫీజు, ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఫీజుతో పాటు టర్మ్ ఫీజులు, ఇంటర్నల్ టెస్ట్, వీక్లీ టెస్ట్, ఫస్ట్ ఎస్ఏ, సెకండ్ ఎస్ఏ, క్వార్టర్లీ, ఆఫ్ ఇయర్లీ, ఇయర్లీ ఎగ్జామ్స్, బోర్డు ఎగ్జామ్స్‌కు అదనంగా ఫీజులు, దానికి తోడు ప్రత్యేకంగా స్పోర్ట్స్ మీట్, మ్యాథమెటిక్స్ డే, టీచర్స్ డే, హిందీ దివస్, సైన్స్ ఫెయిర్ పేరుతో కూడా అదనంగా వసూలు చేస్తున్నారు విద్యార్థి పాఠశాల వదిలి వెళ్లేటప్పుడు మెమో, టీసీ, స్టడీ, కండక్ట్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లతో పాటు గుడ్‌విల్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు.ఈ వసూళ్లు అన్నీ చట్ట విరుద్ధమైనప్పటికీ వారు పట్టించుకోవడంలేదు. వీటికి తోడు విద్యాశాఖలోని కొంతమంది అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి ప్రోటోకాల్ పేరుతో వసూళ్లు చేస్తున్నారనే విమర్శలున్నాయి.ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించే పరీక్షల ఖర్చు, ప్రజా ప్రతినిధుల సన్మానాలు, వార్షిక పరీక్షల ఫీజుల చెల్లింపులు, సైన్స్ ఫెయిర్లు, విద్యాశాఖ కంప్యూటర్ ఆన్లైన్ స్టేషనరీ ఖర్చులు, శిక్షణ తరగతులు, వివిధ రకాల పేర్లతో కలెక్షన్ చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. అంతేగాక పాఠశాలల అనుమతులు రెన్యువల్సు షిఫ్టింగ్ పరీక్ష సెంటర్ల కేటాయింపులు తదితర అనుమతుల జారీలోనూ పర్సంటేజీలు తప్పడం లేదు

ప్రైవేట్ పాఠశాలలతో డీఈవో కుమ్మక్కు: ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో మహబూబాబాద్ డీఈవో కుమ్మక్కయ్యారు. ఫీజుల దందా, అనుమతులు తదితర సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. పైగా పాఠశాలల యాజమాన్యాలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి విద్యార్థి సంఘాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సలహాలు, సూచనలు చేస్తున్నారు. ప్రైవేట్ విద్యపై చాలా సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ చెప్పేందుకు ప్రయత్నిస్తే డీఈవో ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు.

ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు విక్రయించొద్దు : ఎంఈఓ పూల్‌చంద్

ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పాఠశాల ఆవరణలో పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫాంలో ఎలాంటి వస్తువులు విక్రయాలు చేయరాదని ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఈ మేరకు జిల్లా డీఈఓ ఇప్పటికే ప్రైవేటు విద్యాసంస్థలకు ఆదేశాలు జారీ చేశారు. తాము ప్రకటనలు కూడా జారీ చేశాం. అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం. అదనపు సెక్షన్లు అనుమతి లేని భవనాల్లో నిర్వహించొద్దు. అలాంటి వారిపై చర్యలు చేపడుతాం.

పుస్తకాలు విక్రయించకుంటే బతికేది ఎట్లా : ట్రస్మా జిల్లా అధ్యక్షులు జయప్రకాష్

జిల్లాలో 100కు పైగా ప్రవేట్ పాఠశాలలు ఉండగా ట్రస్మా యూనియన్‌లో 59 పాఠశాల మాత్రమే ఉన్నాయి. ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్య తీసుకోకుండా చిన్నాచితక 100లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలపై తనిఖీల పేరుతో ఇబ్బందులు గురి చేస్తున్నారు. విద్యార్థుల అవసరాల రీత్యా పుస్తకాలు విక్రయించవచ్చని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. విద్యారంగంలో సేవ చేస్తున్న పాఠశాలను వేధించడం సమంజసం కాదు. వేల మంది విద్యార్థులున్న కార్పొరేట్ పాఠశాలల్లో లేని నిబంధనలు చిన్నాచితకా పాఠశాలలకు ఎందుకు. మా మనుగడ ఉనికి కాపాడుకోవడం కోసం తాము పోరాటాలకు దిగుతాం.

సమాజాభివృద్ధికి పుస్తకాలు దోహదం

నవతెలంగాణ పుస్తక

ప్రదర్శనను సద్వినియోగం చూసుకోవాలి

ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్

10శాతం రాయితీపై అన్ని రకాల పుస్తకాలు

నవతెలంగాణ పబ్లికేషన్ మేనేజర్ బాబు



నవతెలంగాణ-తొర్రూరు

విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, సమాజ అభివృద్ధికి పుస్తకాలు దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. సోమవారం తొర్రూరు మున్సిపల్ పరిధిలో అన్నారం రోడ్డులోని ఐకేపీ సెంటర్ ముందు ఏర్పాటు చేసిన నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన స్టాల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ శాంతికుమార్ మాట్లాడుతూ పుస్తక ప్రదర్శన, అమ్మకాలు చేపట్టడం హర్షనీయమన్నారు. జూన్ 10 నుంచి 16వరకు కొనసాగే ఈ ప్రదర్శనలో భాగంగా 10శాతం వరకు రాయితీపై పుస్తకాలు లభిస్తున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. చేసిన మంచి పనిని ముందుకు తీసుకు వెళ్లేందుకు రచనలు తోడ్పడుతాయి అన్నారు. మంచి మార్గంలో నడవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. పరీక్ష సమయాల్లో యువతకు అవసరమయ్యే పుస్తకాలు, దేశ అభ్యున్నతికి పాటుపడిన మహనీయుల జీవిత చరిత్రలు, రచనలు, సాహిత్య, సామాజిక స్థితిగతులను చాటే పుస్తకాలు లభించనున్నట్టు చెప్పారు. లాభాపేక్ష లేకుండా సమాజం మేలుకోరే పుస్తకాలను అందిస్తున్న 'నవతెలంగాణ' యాజమాన్యం, సిబ్బంది, పాత్రికేయులు, రచయితలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సీఐటీయూ మండల కన్వీనర్ శ్రీను, నవతెలంగాణ సీనియర్ జర్నలిస్టు తాటికొండ సదాశివరావు, నవతెలంగాణ పబ్లికేషన్ మేనేజర్ బండారి బాబు, ఎగ్జిబిషన్ ఇంచార్జ్ అఖిల్, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరికొండ విక్రమ్‌కుమార్, బొమ్మనబోయిన వెంకన్నయాదవ్, నల్లపు రాజు, గుండా రాజు, కోటగిరి ఏకాంతం, వెంకన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

రేపే పాఠశాలలు పున:ప్రారంభం





-కొరవడిన అధికారుల పర్యవేక్షణ

-పూర్తికాని అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి కనీస సౌకర్యాలు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం చేపట్టింది. అయితే మండలంలో 44గ్రామ పంచాయతీలు, ఒకమున్సిపాలిటీ ఉండగా అందులో 28పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి ఎంపికయ్యాయి. ఈ పాఠశాలల్లో డ్రింకింగ్ వాటర్, మరుగుదొడ్ల నిర్మాణం, ఎలక్ట్రిషన్, బాలికల మరుగుదొడ్లు, తదితర మైనర్ రిపేరు కోసం పాఠశాలలకు ప్రభుత్వం రూ.57లక్షల28వేలు రూపాయల నిధులను కేటాయించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాలి ఆధ్వర్యంలో సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేసుకొని పాఠశాలను అభివద్ధి పనులు చేపట్టారు. ఈ పనులు చేయించేందుకు అడ్వాన్స్‌గా 25శాతం నిధులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. అయినా ఏ ఒక్క పాఠశాలలో కూడా అభివృద్ధి పనులు పూర్తి కాలేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలు పున:ప్రారంభం కావడానికి ఒక్కరోజే మాత్రమే మిగిలి ఉండటంతో పనులు పూర్తికాక పోవడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సహా ఉపాధ్యాయులు కూడా ఒకింత ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి నెలకొందనే విమర్శలు వస్తున్నాయి. జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానుండగా ఇంకా పనులు నత్త నడకన సాగుతుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో పర్యటించి ఆయా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటింటి సర్వే పూర్తి చేయాలి : ఎంపీఓ



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలంలోని గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ నిర్మాణ పనులపై ఇంటింటి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని మరిపెడ మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఎంపిఓ) వై పూర్ణచందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆనేపురం, స్టేజితండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లపై సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వేను 10రోజులలో పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని వారు ఇచ్చిన ఆదేశాల మేరకు మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాలలో ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనేపురం, స్టేజి తండా, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సోమేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



ఏఈవోలపై సస్పెన్షన్ ఎత్తేయాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-తొర్రూరు


గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ సమయంలో రైతులకు అనుసంధానంగా ఉండాల్సిన వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ)లను సస్పెండ్ చేయడం బాధాకరమని, వెంటనే వారి సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రైతులు స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఏవో కే. సోమకుమార్, ఏడీఏలు చేసిన జీలుగా విత్తనాల అవినీతి కూపం నుంచి తప్పించుకోవడానికి కింది స్థాయి ఉద్యోగులు ముగ్గురు ఏఈఓలు జమున, దీపిక, అరవింద్‌లను బలి చేసి సస్పెండ్ చేయడం దారుణమన్నారు. ఈ సంఘటన వ్యవసాయ శాఖ పనితీరును భ్రష్టు పట్టించేలా ఉందని మండిపడ్డారు. జీలుగు విత్తనాల దందాలో ఎలాంటి ప్రమేయం లేని ఏఈవోలను సస్పెండ్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ఏవో కుమార్, ఏడీఏ చేసిన అవినీతిలో ఏఈవోలను భాగం చేసి ఏ ఒక్క రైతును విచారించకుండా విక్రయ కేంద్రాల యజమానులు ఇచ్చిన రిపోర్టును కూడా పట్టించుకోకుండా ఏఈవోలను సస్పెన్షన్ చేయడం బాధాకరమన్నారు. వెంటనే ముగురు ఏఈవోలపై సస్పెన్షన్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు మాలోతు సురేష్ బాబు, ఐలయ్య ,భూపతి, రాజేందర్ సైదా నాయక్, సాయిరాం, రవి, పాప, నరసింహ, దేవేందర్, రాజబాబు, బీరియా నాయక్, లాల్ సింగ్, కిస్తూ, పద్మ, కాళి, స్వాతి, పులమ్మ కమల, పిచ్చమ్మ, బుజమ్మ, విమల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలకు అధికారులే బాధ్యత వహించాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్

కురవి, చిన్న గూడూరు మండలాల్లో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-మహబూబాబాద్



వ్యవసాయ భూముల్లో విద్యుత్ ప్రమాదాలకు విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు సుధాకర్, జిల్లా నాయకులు మల్లెడి కోటయ్య అన్నారు. సోమవారం కురవి మండల కేంద్రంలో కందికొండ, బలపాలలో మలేడి భద్రయ్య బావి దగ్గర రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం నల్లపు సుధాకర్, మల్లేడి కోటయ్యలు మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో విద్యుద్ఘాతానికి పాడి పశువులు మృత్యువాత పడుతున్నాయని, దీంతో రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని తెలిపారు. పాడి పశువులకే కాకుండా రైతులకు కూడా విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉందన్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, ఈ మరణాలకు విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. 30ఏండ్లకోసారి విద్యుత్ తీగలను పునరుద్ధరించాల్సిన బాధ్యత అధికారులకు ఉందని, కానీ విద్యుత్ వైర్లు మార్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి విద్యుత్ తీగలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మతి చెందిన పశువుల రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పిట్టల మోహన్‌రావు, దగ్గయ్య,రమేష్, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

సీఎన్‌జీ గ్యాస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

● ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

సీఎన్‌జీ గ్యాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం మండ లంలోని చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్‌లో వాహనాల గ్యాస్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోమవారం నుండి మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వా డుకలోకి వచ్చాయని అన్నారు. గతంలో గ్యాస్ వినియోగించే వాహ నాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని, జయశంకర్ జిల్లాలో మొట్టమొ దటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సునీత ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులు లక్కం ప్రభాకర్, కొత్త వెంకన్న, కావాటి రవీందర్, సంపత్‌రావు, మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ కలెక్టర్ భవేశష్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అం దచేసిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబం ధించిన 52 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. అయా దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఎండార్స్మెంట్ చేశామని కలెక్టర్ తెలిపారు. శాఖల వారీగా పెండింగ్ సమస్యలకు అధిక ప్రాధాన్య త ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజా వినతులు స్వీకరించారు. రెవెన్యూశాఖ కు సం బంధించినవి 20, ఉద్యోగాలవి 9, పింఛన్‌వి 9, ఇతర శాఖలవి 17 మొత్తం 55 దరఖాస్తులను అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డితో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మూడు నెలలు జిల్లా అధికారులు, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్‌శాఖల అధికారులు మరమ్మతు పనులు ప్రారం భించాలని అన్నారు. వర్షాల నేపథ్యంలో రెడ్ జోన్‌లో ఉండే ప్రాంతాల పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీని వాస్‌కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా పశువైద్యాధికారి జె రవికుమార్, టీజీ ఎన్పీడీసీఎల్ డీఈ ఈ పి నాగేశ్వరరావు, డీఐఓ(ఇరిగేషన్) డి అప్పలనాయుడు, డీఈఓ పాణిని, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్ చంద్ర, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీసీఓ సర్దార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలిద్దాం..

జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ

నవతెలంగాణ - ములుగు

నులి పురుగులను నిర్మూలిద్దామని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదామని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. ఈనెల 20న జాతీయ నులిపు రుగుల నిర్మూలన కార్యక్రమం పురస్కరించుకొని సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా పంచా యతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి, జిల్లా మైనా రిటీ వెల్ఫేర్ అధికారి, జిల్లా స్పోర్ట్స్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫే ర్ అధికారులతో కలిసి జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పిల్లలలో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషకాల లోపం, బలహీనత, కడుపునొప్పి, విరేచనాలు, తదితర దుష్ప్రభావాలు కనిపిస్తాయని తెలిపారు. పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు విధిగా ఇప్పించాలని అన్నారు. అనంతరం డీఎంహెచ్ఓ అప్ప య్య మాట్లాడుతూ... నులిపురుగుల నిర్మూలనకు ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడారు. జిల్లాలో 611 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఒకటి నుండి ఐదేండ్ల పిల్లలు 13349 మంది ఉన్నారని అన్నారు. మొతంగా ఒకటి నుండి 19ఏండ్ల లోపు వారు 73,544మంది ఉన్నారని తెలిపారు. అరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు, ఎంఎల్‌హెచ్‌పీలకు, ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్ సిబ్బందికి ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్‌లు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్, జిల్లాలోని వైద్యాధికారులు, ఎంఎల్హెచ్పి డాక్టర్స్, ఆర్బిఎస్ కే డాక్టర్లు, ఎంసీహెచ్ డాక్టర్స్, సూపర్వైజర్, వైద్య సిబ్బంది, జిల్లా కార్యాలయ సి బ్బంది డెమో తిరుపతయ్య, మానిటరింగ్ సూపర్వైజర్ సంపత్, సీహెచ్ఓ సంపత్‌రావు, దుర్గారావు, భాస్కర్, డీపీఎంఓ సాంబయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతితో కలిసి జిల్లాలోని మిల్లర్ల యజమా నులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... సీఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్ల యజమానులకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఎగుమతులు దిగుమతులు, సీఎంఆర్ ధా న్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

‘పక్కాగా ఇంటింటి సర్వే...’

నవతెలంగాణ-గణపురం

మంచినీటి సరఫరా ప్రక్రియపై ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి 10 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. సోమవారం గణపురం మండలం లోని కర్కపల్లి ఎస్సీ కాలనీలో ప్రారంభమైన మంచి నీటి సరఫరా సర్వే ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వేలో ప్రతి ఇంటిని సందర్శించి సమస్యలు, లోపాలు, తదితర వివరాలు సేకరించనున్నట్టు తెలిపారు. జిల్లాలో దాదాపు 97,791 ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. సర్వే ప్రక్రి యలో వివరాల నమోదును పరిశీలించి సిబ్బందికి సూచ నలు ఇచ్చారు. క్షేత్రస్థాయిలో అనేక ఇండ్లకు నీరు అందడం లేదని, పైపులైన్లు పగిలిపోయి, వాల్వ్ లీకేజీలతో నీరు వృథా అవుతుందంటూ ఫిర్యాదులు వస్తున్నట్టు చెప్పారు. ఈ నేప థ్యంలో జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి ప్రతి ఇంటిని సర్వే చేయనున్నట్లు తెలి పారు. సర్వే 10 రోజుల్లోగా పూర్తి చేసి మిషన్ భగీరథ యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. సర్వే నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ, వ్యవసాయశాఖ ఏఈ వోలు, గ్రామీణాభివృద్ధి క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్‌వా డీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొంటారని అన్నారు. సర్వే ప్రక్రియలో 11 రకాల వివరాలు సేకరిస్తారని, ప్రజలు సహ కరించాలన్నారు. సర్వేపై ప్రతి రోజు నివేదికలు అంద జేయాలని అధికారులకు సూచించారు. డీఆర్డీఓ నరేష్, ఎంపీడీఓ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య పాల్గొన్నారు.





సర్వే సత్వరమే పూర్తి చేయాలి : ఎస్ఈ

ఏటూరునాగారం ఐటీడీఏ : ఆయా గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి ఏర్పాటుచేసిన నల్లా కనెక్షన్ వివరాలను వారం రోజుల్లో సర్వే పూర్తి పూర్తి చేసి వెల్లడించాలని మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో మం గపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, వీఓఏలు, మిషన్ భగీరథ ఏఈలు, సిబ్బంది తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ... గత తెలంగాణ ప్రభుత్వంలో ఇంటింటికి నల్లా పథకం ద్వారా ఎన్ని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఇచ్చారు, వాటి పనితీరును సర్వేలో పొందుప ర్చాలన్నారు. ఓ ఇంటిలో ఎంత నీటిని ఒక రోజుకు వినియో గించుకుంటున్నారని, ఎంత మంది నివాసం ఉంటు న్నారనేది కూడా నిక్షిప్తం చేయాలని కోరారు. ఇంటర్నెట్ లేని గ్రామాల్లో సర్వే చేసే వారు సమీప గ్రామ పంచాయతీకి వచ్చి సర్వే వివరాలు అందించాలని సూచించారు. ఎంపీ డీఓ కుమార్, డీఈఈ సతీష్, ఏఈఈలు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ తాగునీటి సర్వే ప్రారంభం

మల్హర్‌రావు : గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలె త్తకుండా ఉండడానికి ఇంటింటా మిషన్ భగీరథ తాగునీటి సర్వే చేయాలన్న కలెక్టర్ ఆదేశాలతో సోమవారం మం డలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వ్యవ సాయ, ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధి కారులు ఇంటింటా నీటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించా రు. గతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ల ద్వారా ప్రతి ఇంటికి నల్లాలను బిగించారా ,ఈ నల్లాల ద్వారా ఒక కుటుంబానికి సరిపడా నీళ్లు వస్తున్నాయా.అసలే నల్లాలు వేయని ఇండ్లు ఎన్ని ఉన్నాయి తదితర అంశాలు సేకరిస్తూ, ఫొటోస్ సైతం తీస్తున్నారని అన్నారు. పది రోజుల్లో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓ శ్యామ్ సుందర్, పంచాయతీ కార్య దర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, పాల్గొన్నారు.





14,15 తేదీల్లో జిల్లా శిక్షణా తరగతులు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పలిమెల

సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 15 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ తెలిపారు. సోమవారం పలిమెల మండల కేంద్రంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించామని అన్నారు. రైతులు మహిళలు, యువకులు, విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకే శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నామని అన్నారు. జిల్లా ప్రజలు విరివిగా విరాళాలు అందించి, ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సూదుల శంకర్, పడాల రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

జెఈఈ అడ్వాన్స్-2024 ఫలితాలలో

ఆదివాసీ ముద్దుబిడ్డ వెంకటకృష్ణకు 368 ర్యాంక్

నవతెలంగాణ-వాజేడు



జెఈఈ అడ్వాన్స్-2024 మెయి న్స్ ఫలితాలలో ఏజెన్సీ ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామా నికి చెందిన పాయం సాయి వెంకట కృష్ణ ఆల్‌ఇండియాస్థాయిలో 368వ ర్యాంక్ సాధించాడు. ఏజెన్సీ నుండి ప్రతిష్టాత్మకమైన ఐఐటీలో సీటు సాధిం చడంతో కుటుంబ సభ్యులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ

నవతెలంగాణ -తాడ్వాయి

గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజ అన్నారు. సోమవారం తాడ్వాయి మండలం ఇందిరానగర్, కామారం పీటీ, రెడ్డిగూడెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరంలో తరగతులు పునర్ ప్రారంభం అయ్యే లోపు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. వి ద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నా పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో డీఈఓ పాణిని, మండల ప్రత్యేక అధికారి అల్లె అప్పయ్య, సమగ్ర శిక్షణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకు హక్కు కల్పించాలని దీక్ష



నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని బెస్తగూడెం పంచాయతీ పరిధి కొమరంభీమ్ కాలనీకి చెందిన ఆదివాసీలు సాగులో ఉన్న భూములకు హక్కు కల్పించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపట్టారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పునేం సాయి మద్దతు తెలిపారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కొన్నేండ్లుగా వాడగూడెం-జి సర్వే నెబర్ 27లో కొంత భూమిని ఆదివాసులు సాగు చేసుకుంటున్నారన్నారు. కాగా గిరిజనేతరులు సాగు చేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారులు కూడా గిరిజనేతరులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. గతంలో గిరిజనేతరులతో భూవివాదం జరిగిందని, ఆదివాసీ మహిళపై దాడికి పాల్ప డ్డారని వారిపై కేసులు కూడా నమోదైనట్టు తెలిపారు. భూమి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతామని, ఆదివాసీలకు వెంటనే హక్కులు కల్పించాలని కోరారు. దీనిని సుమోటోగా తీసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రతాప్, చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ తునికాకు బోనస్ చెల్లించాలని ధర్నా



నవతెలంగాణ -తాడ్వాయి

పెండింగ్ తునికాకు బోనస్ చెల్లించాలని సోమవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో తునికాకు సేకరణదారులు, తునికాకు సేకరణ కూలీ లతో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ధర్నా నిర్వహించింది. అనంతరం సెక్షన్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి చిరంజీవి, గొంది రాజేష్ మాట్లాడుతూ... 2023 ఫిబ్రవరి నెల చివరి వరకు 2016 నుండి 2023 వరకు పెండింగ్ తునికాకు బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర సిసిఎఫ్ హామీ ఇచ్చి ఏడాదిన్నర దాటినా సగం మంది లబ్దిదా రులకు కూడా బోనస్ అందలేదని మండిపడ్డారు. 50 ఆకుల కట్టకు ఎంత బోనస్ చెల్లిస్తున్నారో చెప్పాలని లేకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేశా రు. స్పందించిన సెక్షన్ ఆఫీసర్ పది రోజుల్లో తునికాకు బోనస్ లబ్ది దారు లందరికి జమ చేస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు అలెం అశోక్, చింత భాస్కర్, సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీనివాస్, కార్యదర్శి కాటా నర్సింగ రావు, లబ్దిదారులు బచ్చల వవెంకటేశ్వర్లు, తాటి వినయ్ ,తాటి కుశన్,మంకిడి సాంబాలక్ష్మి, గుండెబోయిన స్వరూప, నాలి పెద్దక్క, నాలి సూరమ్మ, నాలి చిన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడుదాం

డీఎంహెచ్ఓ అప్పయ్య



నవతెలంగాణ - ములుగు

చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుదామని, అర్హులైన చిన్నారులకు టీకాలు ఇప్పించాలని డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. ప్రతి బుధవారం చిన్న పిల్లలకు టీకాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా సోమ వారం రాయినిగూడెం పీహెచ్‌సీ పరిధి జంగాలపల్లి, కొత్తూరు, సర్వాపూర్ సబ్ సెంటర్‌తోపాటు రాయినిగూడెం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూడు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలలో దాదాపుగా 15మంది పిల్లలకు టీకాలు ఇచ్చే విధానంను తనిఖీ చేశారు. గర్భిణుల నమోదు నుంచి డెలివరీ అయ్యి నెలన్నర రోజులు వరకు తల్లీ పిల్లలను చూసుకో వాల్సిన బాధ్యత ఆశలు, ఏఎన్ఎంలపై ఉందన్నారు. మార్గమధ్యలో బావి తీ స్తున్న కూలీలు కనపడగా మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆగి ఎండ తీవ్రత వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, స్టాఫ్ నర్స్ మున్ని, ఏఎన్ఎంలు అల్లం సులోచన, అల్లం సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

డబ్బులు చెల్లించాలని రైతుల ధర్నా



సీపీఐ(ఎం) మద్ధతు

నవతెలంగాణ - ములుగు

సాయి సహస్ర మిల్లు యజమాన్యం రైతులకు చెల్లించాల్సిన డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. సాయి సహస్ర రైస్ మిల్ యజమాని మహేందర్‌రావు రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించలేదని అన్నారు. యాసంగి పంట ధాన్యాన్ని మొత్తం మహేందర్ రావుకు అమ్మినట్టు తెలి పారు. ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ 15 రోజుల్లోపు రైతులకు మొత్తం డబ్బులు చెల్లించాలని అన్నారు. సివిల్ సప్లై అధికారులు పాత బాకాయిల పేరుతో రైసు మిల్లు మూసి వేయడం బాధాకరం అన్నారు. ములుగు పోలీసులు వచ్చి ధర్నాను ఉపసంహరించి శాంతియుత మార్గంలో రైతులకు రైస్ మిల్ యాజమాన్యానికి మధ్య చర్చలు జరిపారు. 15 రోజులలో రైతులకు డబ్బులు ఇస్తానని మిల్ యాజమాన్యం హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను ఉపసరించుకున్నారు.

15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మహాదేవపూర్

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మండల కేం ద్రంలో ఆదివారం రాత్రి పోలీ సులు పట్టుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు పో లీసులు తనిఖీలు చేపట్టారు. మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన తిరుపతి మేడారం నుండి మహా రాష్ట్రకు అక్రమంగా ఎలాంటి పత్రాలు లేకుండా టాటా ఏస్ వాహనంలో 15 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకు న్నారు. మండల పరిధి గ్రామస్తుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. రేషన్‌బియ్యంను అక్రమంగా తరలిస్తున్న అలోత్ తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

వారం రోజుల్లో ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా ఐడీఓసీని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యా లయం మినీ కాన్ఫరెన్సు హాల్‌లో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుట, బయోమెట్రిక్ హాజరు, సీసీ కెమెరాల పనితీరు, ఐడీఓసీ కార్యాలయ గార్డెన్ నిర్వహణ, ఉద్యోగుల సంక్షేమం, వాహన పార్కింగ్ ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, విద్యుత్ ఆదా చర్యలు, తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అన్నారు. మార్పు మన కలెక్టరేట్ నుండి ప్రారంభం కావాలన్నారు.



ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగడం వల్ల కాన్సర్ భారీన పడే అవకాశం ఉందని అన్నారు. కార్యాలయ సిబ్బందితో పాటు, కుటుంబ సభ్యులు సైతం స్టీల్, సీసాబాటిళ్లు వినియోగించే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యా లయంలో ప్లాస్టిక్ కనిపిస్తే జరిమానా విధిస్తా మని అన్నారు. ప్లాస్టిక్ వల్ల భూమి సారం తగ్గి పంటలు కలుషిత మవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ తిని పశువులు మత్యువాత పడుతు న్నట్లు తెలిపారు. మెరుగైన ఆరోగ్యం కోసం వ్యాయామం చేయాలని అన్నారు. అధికా రులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరు లేకుం టే వేతనం నిలిపేస్తామని అన్నారు. ఐడిఓసి కార్యా లయంతో పాటు ఖాళీ ప్రదేశాల్లో మొ క్కలు నాటాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, డీఆర్డీఏ అధి కారులు నిరంతరం కార్యాలయంలో మొక్కల పెంపకం, లా న్ పరిశీలిస్తూ అందంగా ముస్తాబు చేయాలని సూచిం చారు. మొక్కల సంరక్షణ చర్యలు నిరంతర ప్రక్రియగా జర గాలన్నారు. అధికా రులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ ని ర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐడిఓసి కార్యా లయంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ బిల్లు జీరో చేసే ప్రక్రియలో భాగంగా అవసరం మేర విద్యుత్ విని యోగించాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయానికి అవ తలి వైపు బస్టాపు నిర్మాణం చేపట్టి 15 రోజుల్లో పూర్త య్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషర్‌కు సూ చించారు. ఉద్యోగుల కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఆహారపు నియమాలు పాటిం చాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కేటీకే -1 గనిని జీఎం సందర్శన

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి డివిజన్ కేటీకే-1 గని ఉపరితల ఆవరణను సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ సందర్శించి గని క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా తిని పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల గని సంక్షేమ అధికారి, క్యాంటీన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం గని ఆవరణలో కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు గనులలో, కాలనీలలో, క్వార్టర్లలో ఎదుర్కొంటున్న సమస్యలు లిఖితపూర్వకంగా గని సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కేటీకే-1,5,6 గ్రూప్ ఏజెంట్ రాజశేఖర్, ఏరియా రక్షణాధికారి జీఎల్ ప్రసాద్, గని మేనేజర్ వెంకట్రావు, సేఫ్టీ అధికారి పాండే, సంక్షేమ అధికారి సాదన్, గుర్తింపు సంఘం(ఏఐటీయూసీ) ఫిట్ సెక్రటరీ గంగవరం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



'బదిలీలు, పదోన్నతులు' చేపట్టాలి

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఉపా ధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గిరిజన సంక్షేమ శాఖా కార్యదర్శి అజ్మీరా శరత్ నీ, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డిని టీఆర్టీఎఫ్ బృందం కలిసింది. గిరిజన సంక్షేమ శాఖలో అనేక సంవత్సరాలుగా పదోన్న తులు బదిలీలు



లేకపోవడం మూలంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యా యులకు తీవ్ర నష్టం జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూలు విడుదల చేసి ఐటిడిఎ గిరిజన సంక్షేమ శాఖ లో పనిచేస్తున్న తమను విస్మ రించడం భావ్యం కాదని అన్నారు. వెంటనే గిరిజన సంక్షేమ శాఖ ఉపా ధ్యాయుల పదోన్నతులు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా జనరల్ సెక్రెటరీ అజ్మీర రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ భూమాఫియాపై చర్యలు తీసుకోవాలి

సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూదాన్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో శంకర్ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా భూదాన్ భూములను నిజమైన పేద వారికి అందకుండా గత ప్రభుత్వాలు అక్రమాలకు పాటుపడుతూ భూదాన్ భూములలో భూ మాఫియాగా వ్యవహరించాయన్నారు. ఆచార్య బినోబాబాయ్ భూస్వాములకు నుండి భూమిని దానంగా 1951లో దాదాపు 1.77.333 ఎకరాలు తీసుకొని భూమి, ఇల్లు లేని పేదవారికి పంపిణీ చేయాలన్నారు. 1965 భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వం బోర్డును రద్దుచేసి భూదాన్ భూములను పేదవారికి పంపిణీ చేయకుండా ఇష్టారాజ్యాంగా ఆక్రమించుకుందని అన్నారు. మై హోమ్ రాజేశ్వరరావు లాంటి వారికి భూములను అమ్ముకున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ భూదాన్ యజ్ఞ బోర్డు పేరు పెట్టుకొని పాత తేదీలతో పోస్టింగ్ ఇస్తూ ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న భూదాన్ బోర్డు మాజీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ సర్వోదయ మండలి భూపాలపల్లి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చుండూరు గోపాలరావు, అధికార ప్రతినిధిగా తడక శ్రీధర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా గంట కొండాల్ రెడ్డి, సముద్రాల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నారగాని ఎల్ల స్వామి గౌడ్, కార్యదర్శి ఉడుత రవీందర్, కోశాధికారి సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులు తిరుపతి రాజబాబు కొయ్యల గౌతం గౌడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆదివాసీ నాయకపోడ్‌లకు లబ్ధి చేకూరట్లేదు

ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానందం

నవతెలంగాణ - ములుగు

ఆదివాసీ నాయకపోడ్‌లకు లబ్ధి చేకూరట్లేదని ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూనా దయానందం అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గట్టమ్మ దేవాలయం వద్ద సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా దయానందం హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల మంది ఆదివాసీ నాయకపోడ్ కులస్తులు ఉన్నారని, వారికి ఉన్నత విద్య, వైద్యం అందడం లేదని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. ఏటూర్‌నాగారం ఐటీడీఏ వెబ్‌సైట్‌లో ఆదివాసీ నాయక్‌పోడ్ కులస్తుల పేర్లు లేవని అన్నారు. గత ప్రభుత్వంలో అన్ని ఉండేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నాయకపోడ్ కులస్తుల నామకరణం తీసివేయడం దురదష్టకరమని అన్నారు. వెంటనే వెబ్‌సైట్‌లో నాయక్‌పోడ్‌ల వివరాలు పొందుపర్చి వారి ఉనికిని కాపాడాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐఏఎస్ అధికారిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకపోడ్ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజన్న, సంస్కృతి సంప్రదాయాల రాష్ట్ర అధ్యక్షుడు మిషన్ని రాజన్న, ఉద్యోగుల సంఘ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఉల్లాల



మల్లేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు కోట రామకష్ణ, భూపాలపల్లి సేవా సంఘం జిల్లా అధ్యక్షు లు గొట్టం భూమయ్య, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పెద్ది సతీష్, కృష్ణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు .

ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం టియుఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడుచెర్లలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యమ కారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా 250 గజాల స్థలంతో పాటు, గుర్తింపు కార్డులు, పెన్షన్లు, హెల్త్, ఉచిత బస్ పాసులతో పాటు



అమరవీరుల కుటుంబాలకు పెన్షన్లు, జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ భూపాపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మహిళా మండల అధ్యక్షురాలు బండారి యశోద, ఉద్యమకారులు దుబాసి పార్వతక్క, షేక్ చాంద్ పాషా, వెంకటస్వామి, నాగేష్, గట్టయ్య, నవీన్, సదయ్య, రాజేశం, రమేష్, వసంత, రాజయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పథాకాల పట్ల ఆటపాటలతో అవగాహన

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల సోమవారం మండలంలోని పస్రా, ముత్తాపురం గ్రామాలలో జిల్లా కలెక్టర్, డీపీఆర్ఓ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి రొంటాల కుమార్ బృందంతో ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, సమీపంలో ఉన్న అధికారులను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రేలా కుమార్, రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, మార్త రవి, కనకం రాజేందర్, ఎండి



రహీమొద్దీన్, బోడ కిషన్, రామంచ సురేష్, ఉప్పుల విజయ్ కుమార్, పొలెపాక తిరుపతి, గోల్కొండ నరేష్, ఉంద్రాతి భాస్కర్, కామెరదీపక్, మొగిలిచర్ల రాము, శ్రీలత, శోభ పాల్గొన్నారు.

భూములకు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మంగపేట

గత 35 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న తమ భూములకు ఆక్రమణదారుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం మండలంలోని పూరేడుపల్లి గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ ఖైరీ వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. అనంతరం రైతులు సప్ప నరసమ్మ, మంద జయ, బొచ్చు సంజీవలు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా తమకు జీవనాధారంగా వుంటున్న భూములను కొమ్మినేని ప్రభంజన్ రావు, పురం లక్ష్మణ్ రావు అన్యాయంగా



ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. వారి బారి నుండి భూములను రక్షించుకునేందుకు తహసీల్దార్‌ను కలసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ వీరస్వామి భూములను సర్వే చేయించి ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని తెలిపినట్లు రైతులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రైతులు ఇట్టిబోయిన లక్ష్మమ్మ మంద సునీత, మంద రమణ, చాత లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బడి-ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

అదనపు (లోకల్ బాడీ) కలెక్టర్ శ్రీజ



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బడి-ఈడు పిల్లలందరినీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) శ్రీజ కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో జరిగిన బడిబాట ర్యాలీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నాయని అన్నారు. పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్య పొందాలని కోరారు. అనంతరం కామారం ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మరమ్మతు పనులను పరిశీలించారు. బడిబాట కార్యక్రమంలో ప్రతిరోజు సేకరించిన వివరాలను వీఈఆర్‌లో పొందుపర్చి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు అర్షం రాజు, జి సాంబయ్యతోపాటు మండల నోడల్ ఆఫీసర్, ప్రధానోపాధ్యాయుడు రేగ కేశవరావు, పంచాయతీ కార్యదర్శి రేగ రాజశేఖర్, ఉపాధ్యాయులు బాబురావు, రవీందర్, లక్ష్మయ్య, పాపారావు, వెంకటలక్ష్మి, రేణుక రజిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో బడిబాట



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని నాచారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం అంగన్‌వాడీ సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండున్నర సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. తద్వారా పాలు, గుడ్లు, పప్పులు, నూనెలు, బాలామృతం తదితర పోషకారాలు లభించే ఆహారపదార్థాలు అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, రమ, విజయ, లక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

మహాదేవపూర్‌లో బడిబాట..



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని హై స్కూల్ ఉపాధ్యాయులు మడక మధు రాజబాబు, హెూలీ పాషా ఆధ్వర్యంలో సోమవారం గడి హనుమాన్ వాడలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని సూచించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత విద్య మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు ప్రతి రోజు ఒక గ్రామంలో పర్యటించి విద్యార్థులను బడిలో చేర్పించాలన్నారు.

'మల్లయ్య'కు నేషనల్ అవార్డు



నవతెలంగాణ-గణపురం

పూనేలో నేషనల్ చైర్మన్ బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జెన్కో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ చిలువేరు మల్లయ్య అందుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహితి అకాడమీ వారు ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమ కారులు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డులు అందజేస్తారు. టీఎస్ జన్కోలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న చిలువేరు మల్లయ్యను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసి పూణేలో అవార్డు అందించినట్లు ఆయన తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధి మందపల్లి లక్ష్మికి మంజూరైన రూ.14,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, నాగుల బాపు, ఒడేటి లక్ష్మారెడ్డి, ములకల శ్రీనివాస్, కాబట్టి రాజేశం, సంధ్య, నాగరాజు, సుందర్, వెంకట్, తిరుపతి, కొయ్యల మహేష్, సురేష్, బొందయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక లారీలపై పోలీసుల కన్నెర్ర

ఒకే రోజు జిల్లాలో 50 కేసుల నమోదు : జిల్లా ఎస్పీ శబరీష్

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని 9 పోలీసు స్టేషన్ల పరిధిలో అధికలోడు ఓవర్ స్పీడ్‌తో వెళుతున్న ఇసుకలరులపై జిల్లా పోలీసులు కన్నెర్ర చేసి 50 కేసులు నమోదు చేసి రూ.1,11870 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సోమవారం తెలిపారు. ములుగు పోలిస్ స్టేషన్ పరిధిలో 5 ఇసుక కేసులు, 5 లారీలు, వెంకటాపూర్ 5 ఇసుక కేసులు 5 లారీలు,పస్రా 4 ఇసుక కేసులు 4 లారీలు, తాడ్వాయి 5 ఇసుక కేసులు - 5 లారీలు, ఏటూరునాగారం 5 ఇసుక కేసులు - 5 లారీలు,మంగపేట 8 ఇసుక కేసులు - 8 లారీలు, వెంకటాపురం 8 ఇసుక కేసులు - 8 లారీలు, వాజీడు 5 ఇసుక కేసులు - 5 లారీలు, పేరూరు 5 ఇసుక కేసులు - 5 లారీలు, మొత్తం 50 కేసులు ఒకే రోజులో నమోదయ్యాని అన్నారు.

ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలి

భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలిస్ స్టేషన్ కు వచ్చే ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించి, విచారణ జరిపి, కేసులు నమోదు చేయడంలో పాటు ప్రజలకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించి,16 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బాధితులకు న్యాయం అందించే విషయంలో పటిష్ఠంగా పని చేయాలని అన్నారు. చట్టాలను అతిక్రమించే వారు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను సహించబోమని హెచ్చరించారు. భూ తగాదాల విషయంలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. కోర్టు కేసులలో ఉన్న భూ తగాదాల విషయంలో కోర్టుల ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

'పోస్టులు' మంజూరు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కార్ సమ్మయ్య

నవతెలంగాణ - ములుగు

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ప్రకటనలో కోరారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి గతంలో ప్రభుత్వం ప్రకటించినట్లు పదివేల ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పోస్టులు మంజూరు చేయాలని కోరారు. 1986 నుండి ఇంటర్, టీటీసీ చేసి ఉద్యోగంలో చేరి 38 సంవత్సరాలు దాటుతున్నా విద్యార్హతలు ఉన్న ఎల్ఎఫ్ఎల్ పోస్టు ప్రమోషన్ పొందలేకపోయారని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ ,పదోన్నతుల షెడ్యూల్ ఆహ్వానిస్తూనే బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా మెరిట్ లిస్టుల్లో అక్రమాలు జరగకుండా నిర్వహించాలని సూచించారు. దీర్ఘ కాలంగా ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. పెండింగ్ నాలుగు డీఏలను మంజూరు చేయాలని పీఆర్సి కమిటీ రిపోర్ట్ ప్రకటిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రెండవ పీఆర్సి అమలు చేయాలని కోరారు.

కేసు నమోదు చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

తప్పుడు వార్తలు రాస్తున్న 'ఇది తెలంగాణం' ఎడిటర్ చలమల శంకర్ పై చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారం ములుగు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్ ని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిన్న ఇది తెలంగాణం అనే పత్రికలో యూ ట్యూబ్ చానెల్‌లో ఇసుక బుక్కుతున్న నేతలు అని తప్పుడు కథనాలు రాసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న కొంత మంది వ్యక్తులు మంత్రి సీతక్క పై బురద జల్లి శునకానందం పొందాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పుడు ములుగు జిల్లాలో ఒక్క కొత్త ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వలేదని అన్నారు. తప్పుడు కథనాలు ప్రచురించే వారికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బాణోత్ రవి చందర్, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,ఎండీ అప్సర్ పాషా, సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

తై బజార్ వేలం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం తై బజార్ వేలం నిర్వహించారు. గడ్డం నగేష్, తుపాకుల రామయ్య పాల్గొనగా తుపాకుల రామయ్య రూ.4,00,000వేలంతో తైబజార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీఓ ప్రసాద్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ డిప్యూటీ సీఈఓగా కృష్ణప్రసాద్

నవతెలంగాణ-మంగపేట

మంగపేట ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న కృష్ణప్రసాద్ జెడ్పీ డిప్యూటీ సీఈఓ(ఎఫ్ఏసి)గా అదనపు భాధ్యతలు చేపట్టినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశానుసారం సోమవారం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ విధుల్లో చేరినట్లు కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. తనకు బాధ్యతలు అప్పగించడంతోపాటు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com

బీసీజీ టీకాపై అవగాహన కలిగి ఉండాలి : డీఎంహెచ్‌వో కళావతిభాయి



నవతెలంగాణ-మహబూబాబాద్

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో త్వరలో పెద్దలకు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ టీకాపై వైద్యశాఖ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని డీఎంఅండ్‌హెచ్‌ఓ కళావతిభాయి అన్నారు. సోమవారం పట్టణంలోని ఐఎంఏహాల్‌లో వైద్యాధికారులకు,సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని డీఎంహెచ్‌ఓ ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 18ఏళ్ల పైబడిన వారందరికీ బీసీజీ టీకా అందించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాన్నారు. బీసీజీ వ్యాక్సిన్ అందించేందుకు అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఎచ్‌ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రశాంత్, డబ్ల్యూహెచ్‌ఓ కాన్సల్టెంట్, కన్సల్టెంట్ డాక్టర్ విష్ణు, డాక్టర్ బిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సిబ్బంది కే రాజు, వడ్డెబోయిన శ్రీనివాస్, మంగమ్మ, సౌమిత్, నీలిమీ, శ్వేత పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసిన 'అరూరి'



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అమిత్‌షాను మల్కాజ్‌గిరి ఎంపిగా గెలిచిన ఈటెల రాజేందర్, బిజెపి నేతలు అరూరి రమేష్, ఎర్రబెల్లి ప్రవీణ్‌రావులు పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. సోమవారం న్యూఢిల్లీలో వీరందరూ కేంద్ర మంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. అరూరి రమేష్ తాజాగా వరంగల్ ఎంపీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి పరాజయంపాలైన విషయం విధితమే.

డిసితండాలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా లో సోమవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మురికి కాల్వలో పేరుకుపోయిన చెత్త వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని మున్సిపల్ అధికారులను, సిబ్బందిని పంపించి మురికి కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు డి సి తండా వాసులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి : మండలం లోని వడ్లకొండ లో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం సంగెం మండలం రామచంద్రపురంకు చెందిన జేసిబి ఓనర్ ఉడుతబోయిన ప్రభాకర్-కనుకమ్మ దంపతులు రూ.11,116లు ఆలయ కమిటీ నిర్వాహకులకు సోమవారం అందజేశారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడికి పరామర్శ

పర్వతగిరి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ తండ్రి అమ్రు నాయక్ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ సోమవారం శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో కాంగ్రెస్ నాయకులు కందికట్ల అనిల్, పుల్లూరి దిలీప్ గౌడ్, ఎర్రబోయిన సాంబరాజు, కత్తుల శ్రీనివాస్, నీరటి ప్రశాంత్, ధోనికి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో నాటుసారా అమ్ముతున్న నెక్కొండ మండలం మైబు నాయక్ తండాకు బానోతులక్ష్మి, బాదావత్ పున్నమ్మ, భూక్య వీరమ్మ, బాదావత్ విజయ, భానోతు తారమ్మ, బానోతు రూప్లి అనే ఆరుగురు మహిళలను పట్టుకొని వారి నుండి రూ.14400లు విలువైన 36 లీటర్ల నిషేధిత నాటు సారా పర్వతగిరి పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో సిఐ ఈ.శ్రీనివాస్, ఎస్సై జి.వెంకన్న, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్స్ కాలనీలో పిచ్చి మొక్కల తొలగింపు

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఈదుల పూసపల్లి రోడ్డులోని టీచర్స్ కాలనీలో చిల్డ్రన్స్ పార్కు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు,సర్కార్ తుమ్మ చెట్లు జేసీబీతో సోమవారం వార్డు కౌన్సిలర్ జనార్ధన్ ఆధ్వర్యంలో పార్కుకు వచ్చే వారికి ఇబ్బంది కలుగుతుందని ఆ కాలనీవాసులు వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జేసీబీ సాయంతో ముళ్లపొదలను తొలగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రాచకొండ ఉపేందర్, సజ్జనము విద్యాసాగర్, గోనె కార్తీక్, గంధసిరి మురళి, టీచర్స్ కాలనీ వాసులు వార్డు కౌన్సిలర్ చిట్యాల జనార్ధన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే విలువలతో కూడిన విద్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించి భావి భారత పౌరులను సన్మార్గంలో నడిపిస్తున్నట్లు హెచ్‌ఎంలు గుగులోతు కిషన్‌నాయక్, సమ్మెట వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని జమాన్లపల్లిలో ఎంపీపీఎస్, జెడ్‌పిహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలోవారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చైర్మన్లు ఉమా, సునీత, ఉపాధ్యాయులు ప్రభావతి,దేవి, మహేశ్వర్, సరిత, బ్రహ్మం పాల్గొన్నారు.

అధికార కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ నాయాబ్ తహసిల్దార్ రంజీత్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఇప్పుడు రాజకీయ పరిస్థితుల్లో చాలా అత్యవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి, మొగిలి శ్రీనివాస్ రావు, మట్టెడ మొగిలి, ఉమమహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కాంగ్రెస్ ప్రభుత్వం న్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఎంసీపీఐ (యు) జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి నీల రవీందర్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహశీల్దార్ ద్వారా సీఎంకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దామె రకొండ రమేష్, పక్కల కిషన్, గుర్రాల మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యులు ఎండి. ఉస్మాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పెంట తిరుపతి, అరికిళ్ల సదానందం, చిలకల రాజయ్య, మంద భద్రయ్య, ముప్పారపు శంకర్, జవ్వాజీ నరసయ్య, నాలికే సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరుతూ సోమవారం వర్ధన్నపేట మండల తహశీల్దార్ కు ఎంసిపిఐయూ వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్య క్ర మంలో మంద బాబు, ఉడత బిక్షపతి, గజ్జల రాజు, ఎండి.లతీఫ్, ఉడుత శ్రీను, రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో విఫలమైందని, ప్రజా సమస్యలను మరియు రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్ కోరారు. మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ టి. వెంకటస్వామి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కా అశోక్, సోమిరెడ్డి రవి, గోనె రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నగరంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, రాయినేని ఐలయ్య, నల్గొండ రవి, ప్రభాకర్, నర్సయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా మల్యాల రహదారి

- నాలుగు కిలోమీటర్లు, 33మూల మలుపులు
- డబుల్‌రోడ్డు నిర్మించాలని ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-మహబూబాబాద్

మండలంలోని మల్యాల గ్రామానికి వెళ్లే రహదారి ప్రమాదభరితంగా ఉంది. గ్రామానికి వెళ్లే రోడ్డు సింగిల్ రోడ్డు చిన్నగా ఉండగా ఇరువైపులా ముళ్ల పొదలు ఏపుగా పెరిగి రోడ్డుపై ఆవరించి ఉన్నాయి. దీనికి తోడు ఈ రోడ్డు 4 కిలోమీటర్ల దూరానికి 33 మూలమలుపులు ఉండడంతో ప్రతినిత్యం రాకపోకలు కొనసాగించే వాహనదారులు, ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఈ రోడ్డు జిల్లా కేంద్రానికి కేవలం నాలుగు కిలోమీటర్ల దూరం.. మున్సిపల్ సరిహద్దులకు కేవలం 3 కిలోమీటర్లు... కొండా లక్ష్మణ్ బాపూజీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా.. 155 ఎకరాల వ్యవసాయ ప్రభుత్వ భూమి.. రైతు విత్తన పరిశోధన కేంద్రం (కేవీకే) పం డ్ల పరిశోధన కేంద్రం, జన్నారెడ్డి వెంకట్రెడ్డి ఉద్యానవన పరిశోధన కేంద్రం.. మామిడి, కొబ్బరి, సపోటా, జామ, వివిధ రకాల విత్తన వంగడాల ఉత్పత్తి.. పాలిటెక్నిక్ కళాశాల కొలువుదీరి ఉన్నాయి. ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రతి ఒక్కరూ ఈ రోడ్డుపై ప్రయాణించాల్సిందే.

మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఊరు ఉండగా ఒక కిలోమీటర్ పొడుగునా మున్సిపాలిటీ పరిధిలో ఆవరించి ఉంది మున్సిపల్ పరిధిలో రహదారి మొత్తం తవ్వకాలు జరిపి ఏడాదిన్నరగా రోడ్డు వేయకుండా వదిలేశారు. పర్సంటేజ్ కోసం వేధిస్తున్న రాజకీయ నాయకులు తట్టుకోలేక కాంట్రాక్టర్లు మారుతున్నారు. దానికి తోడు మున్సిపల్ సరిహద్దుల నుంచి మల్యాలకు వెళ్లే గ్రామం వరకు ఇరువైపులా ఉన్న ముండ్ల చెట్టును తొలగించడానికి మల్యాల గ్రామ పంచాయతీ అధికారులు కూడా స్పందించడం లేదు. ఈ రహదారికి మధ్యలో రెండు ఎస్సారెస్పీ కాలువలు దాటాల్సి ఉంటుంది. ఆ కాలువల వద్ద ఉన్న ఇరుకైన వంతెనలు 90డిగ్రీస్‌లో ఉన్న మూలమలుపులు తాటి చెట్టు లోతుగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలు భయానకంగా ఉన్నాయి. మూల మలుపుల వద్ద దగ్గరికి వచ్చేంత వరకు కూడా ఎదురుగా వచ్చే వాహనం కనిపించడం లేదు. ఇదే రహదారిలో మున్సిపాలిటీకి చెందిన ప్రతిపాక దళిత కాలనీ, గిరిజనులకు చెందిన వినాయక నగర్ కాలనీ, బాబునాయక్, సక్రాంతండా, బీసీలకు చెందిన మంగలి కాలనీ, అన్ని వర్గాలకు చెందిన ప్రజలుపేట గ్రామం, ఇదే అడ్డదారిలో కురవీకి వెళ్లే, మల్యాల మీదుగా వెళ్తే రాయనిపట్నం, నేరడా, తట్టుపెల్లి, మాధవపురం లాంటి గ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న రోడ్డును ప్రజాప్రతినిధులు నిధులు కేటాయించి డబుల్ రోడ్డు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

'ఉపాధిహామీ'ని నిర్వీర్యం చేసే కుట్రను తిప్పికొట్టాలి

ఎంపీడీవో కార్యాలయం ముందుధర్నా, వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-బయ్యారం

ఉపాధిహామీ పథకానికి నిధులు కేటాయించకుండా, పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఉపాధిహామీ కూలీల సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన దశలవారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ 2005లో ప్రారంభమైన ఉపాధిహామీ చట్టం 100 రోజుల పాటు లక్షలాది కుటుంబాలకు ఉపాధిని, ఆదాయాన్ని కల్పిస్తుందని తెలిపారు. వంద రోజుల పని ఆదాయం కుటుంబానికి సరిపోవడం లేదని, రోజులు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. ప్రతి ఏటా పాలకులు ఉపాధిహామీ అమలుకు సరిపోయే నిధులు కేటాయించకుండా నిధుల కొరతతో చేసిన పని దినాలకు కూలి ఇవ్వకుండా ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, బీరెడ్డి సంగన్న, ఏనుగుల మురళి, ధరావత్ మంగీలాల్, వీరబోయిన ఐలయ్య, పీడీఎస్‌యూ నాయకులు నేతకాని రాకేష్, సమ్మక్క, కమలమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

నవతెలంగాణ-తొర్రూరు

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న మంగళవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ వినియోగదారుల ఫోరం చైర్మన్ కేఎన్ గుట్ట సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తామని ఆయన తెలిపారు.

ఈ వేదికపై విద్యుత్ బిల్లుల సమస్యలు, వోల్టేజీలో హెచ్చుతగ్గులు, నూతన సర్వీసుల విడుదల, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్పులు తదితర సమస్యలపై లిఖితపూర్వక ఫిర్యాదులను స్వీకరిస్తామని తెలిపారు. తొర్రూరు, చిన్నవంగర, పెద్దవంగర సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.